శ్రీ

సుభద్రాపరిణయము

ప్రథమాశ్వాసము.

ఉ. శ్రీయలరన్ సుభద్రయును సీరియుఁ బార్వముల న్మెలంగఁగ
త్యాయతలీల నీలకుధరాగ్రమునందు వసించి నిచ్చలుం
బాయక భక్తకోటి కనపాయశుభంబు లొసంగు శ్రీజగ
న్నాయకదేవదేవుఁ డభినంద్యకృపామతి మమ్ముఁ బ్రోవుతన్.

చ. జలజదళాక్షు వక్షమను సౌధతలంబునఁ గౌస్తుభాతిని
ర్మలమణిదీప దీప్తులు విరాజిలఁ గాపురముండి ముజ్జగం
బులు గరుణాకటాక్షమునఁ బ్రోచు జగజ్జనయిత్రి లక్ష్మి ని
చ్చలు నుమదీయ గేహమున సంతసమూని వసించుఁగావుతన్. ౨

చ. అగజవివాహవేళఁ దన యాననముం బోల్చు సుధాంశుమండలం ౮
బెగడఁగఁ జూచి పెండ్లికొడుకేమిటికిం దలఁ బ్రాలపళ్లెమి ౩
మ్ముగ ధరియించె నంచు నతిముగ్ధతఁ బల్కు భవాని నెచ్చెలిం
దగఁగని నవ్వు శంకరుఁ డుదారత మాకు నభీష్టమీవుతన్. ౩

చ. కరిముఖుఁ గన్నతల్లి శశిఖండవిమండను కూర్మిరాణి భూ
ధరవరు ముద్దుపట్టి నిజదాసగృహాంగణకల్పవల్లి ని
ర్జరనికర ప్రపూజిత విరాజితచారుపదారవింద శాం
కరి భువనైకమాత కుతుకంబున మాకు శుభంబు లీవుతన్. ౪

శా. వందారుత్రిదశాధిపప్రముఖ దేవవ్రాతమౌళిస్ఫుర
న్మందారద్రుమదివ్య సౌరభమిళన్మంజు ప్రసూనాగ్రని
ష్యందన్నవ్యమరంద బిందుపరిషిక్తాంఘ్రిద్వయుం డాళితా
నందుం డెప్పుడు మాకు నిచ్చు నతులానందాయురారోగ్యముల్. ౫

క. తెలిలావుపులుఁగు మావులు, గలయుల వేలుపుల పెద్ద గాదిలి కలికిం
బలుకుల చిలుకల కొలికిం, దలఁతున్ సాహృదయవీథిఁ బరలనిధక్షి

చ. ధనదసుహృన్నగాగ్రస ముదంచితదివ్యకపాల మాలికల్
గనుఁగొని గొప్పయుండ్రములుగా మది నెంచి కరంబు సాచిన
గ్గనవిఘ్నరాజు నంచలఁచి కౌతుకలీలనటించు పార్వతీ
తనయుఁ షణ్ముఖుఁ రాజప్రమదంబున మత్కృతిఁ బ్రోచుఁగావుతన్ ౭

గీ. వామలూరుభవుని వ్యాసుమల్లణుఁ గాళి దాసుమాఘుఁ జోరుదండిఁ బ్రవర
సేనుభట్టబాణు శ్రీహర్షభవభూతి భారవినిమయూరుఁ బ్రస్తుతింతు. ౮

గీ. నన్నపార్యునిఁ దిక్కయజ్వను నాచిరాజు సోమునమరేశు శ్రీనాథు భీమకవిని
రంగనాథునిఁ బోతయప్రాజ్ఞవరుని శంభుదాసుని భాస్కరు సంస్మరింతు. ౯

సీ. కౌండిన్యగోత్రవిఖ్యాతునిఁ గూచిమంచ్యన్వయాంభోధి నీహారకరుని
గంగనమంత్రి శేఖరునకునంగనామణియగు లచ్చమాంబకును సుతుని
బహుకావ్యనిర్మాణ బంధురప్రతిభునిఁ గుక్కుటేశ్వర కృపాంకూరలబ్ధ
సత్కవితామహాసామ్రాజ్య భారధౌరేయుని బుధజనప్రియ చరితుని
దెందులూరిలింగనారాధ్యదేశికేంద్ర, దత్తమాహేశ్వరాచార వృత్తుఁ దతనిఁ
గండరాడ ఘనగ్రామమందిరుని మదగ్రజునిఁ దిమ్మకవిరాజు నభినుతింతు. ౧౦

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, మహాకవివర్ణనంబునుం గావించి, యేనొక్క
మహాప్రబంధంబు రచియింపంబూని యున్నసమయంబున. ౧౧

సీ. బ్రహ్మహత్యాఖిలపాపసంఘాత జంఝూవాతమే వేల్పు సౌధచక్ర
ముసురాపానోగ్ర దురితాంధకారార్క కిరణమే దేవుని కేతనంబు
గురుతల్పగమనాఘ ఘోర శుష్కాటవీదవవహ్ని యే ప్రభుదర్శనంబు
కనకాపహరణ దుష్కలుషపర్వత మహాశని యే విభుని సుప్రసాదకణము
వితతతత్సహవాసాది వృజినకలుష, పంచముఖడింభమే స్వామి పాదతీర్థ
మట్టిపురుషోత్తమోత్తమ పట్టణాధి, నాయకుండైన శ్రీజగన్నాయకుండు. ౧౨

క. ఒకనాఁడు నాకుఁ గలలోఁ, బ్రకటకృపాస్వాంతుఁడగుచుఁ బ్రత్యక్షంబై
నికటమున నిల్చి మెల్లన, యకుటిలగతి నిట్టులనుచు నానతియిచ్చెన్ ౧౩

గీ. వత్స వినుము నీవు నా పేరివాఁడవగుట,
నీకు భద్రంబు లిడవచ్చి నిలచినాఁడ
పొసఁగ నిహపరసౌఖ్యంబు లొసఁగువాఁడ
నిందు వేడుక మదిఁ బూని యుండికొనుము. ౧౪

క. వెరవొప్పార సుభద్రాపరిణయమొనరించి మాకు భక్తి దలిర్పం
దిరముగఁ గృతిగావింపుము, సరసయశస్సాంద్ర జగ్గసత్కవిచంద్రా. ౧౫

వ. ఆ యానతిచ్చి యప్పరమేశ్వరుం డంత [illegible] నేనత్యంత సంతుష్టాం
తరంగుండనై. ౧౬

షష్ఠ్యంతములు.

క. భద్రిగజ రక్షణునకు సు, భద్రావదనాంబుజాత భాస్కరునకు ని
ర్నిద్రప్రభావునకు బల, భద్రసమేతునకు విహగపతికేతునకున్. ౧౭

క. ఇంద్రద్యుమ్న సరస్తట, సాంద్రవిహారానుమోద సదమలమతికిన్
చంద్రార్క నయనునకును, స్తంద్రికృపాసింధునకును జనబంధునకున్. ౧౮

క. నిరవద్య పతితపావన, బిరుదాంకునకున్ సమస్తబృందారకకిం
నరగరుడ యక్షపణిఖే, చరవిద్యాధరకదంబ సంసేవ్యునకున్. ౧౯

క. హరిహయముఖనిఖిలామర, వరమకుట విఘటితదివ్యమణిరుహరాగో
త్కరరుచి నీరాజితమృదు, చరణ సరోజునకు భానుసమతేజునకున్. ౨౦

క. శక్రోపలనిభగాత్రునకు, క్రూరజనావన క్రియాసూత్రునకున్
నక్రాపహరణ కారణ, చక్రాయుధ సహితపాణిశతపత్రునకున్. ౨౧

క. శతధృతినత చరణునకున్, దితిసుతకుల హరణునకును సుస్థిరతరణి
శ్రుతశరణాభరణునకున్, నతజనశరణునకు నీలనగశరణునకున్. ౨౨

వ. సమర్పణంబుగా నారచియింపంబూనిన సుభద్రాపరిణయంబను శృంగార రస
ప్రబంధంబునకుం గథావిధానం బెట్టిదనిన. ౨౩

క. శ్రీకరమై మునిలోకవ, శీకరమై జగదతీత చిరతరబహుప్రా
ణ్యాకరమై నైమిశమను, ప్రాకటగహనస్థలంబు పరగుధరిత్రిన్. ౨౪

క. ఘనులవ్వని శౌనకముఖ, మునివరులత్యంత మోదమునం బుణ్యకథల్
వినుచుండిరి రోమహర్షణ, తనయుని గనియునికి వినయతత్పరులగుచున్. ౨౫

గీ. మునివరేణ్యా నరుండు మనుసుభద్రాసతి, మనువు పెండ్లియైన మహితచరిత
తెలుపవలయు మాకు దృఢమతి సననాత్మ, యలమి వారి కిట్లు తెలుపదొడగె. ౨౬

మ. వలయున్ సర్వపురాధిరాజములలో విఖ్యాతమై యొక్క ప్రోల్
బలభిద్రత్న వినూత్న కాంచనకనత్ప్రాసాద కేళీకళా
కలనా కౌశల కామినీముకురశంకాకారి రాకానిశా
త్వలి నీరాంధత మండలంబవని నింద్రప్రస్థనామంబునన్. ౨౭

క. ఆపురమమరావతి భవజిత, గోపురమమరీ నిబద్ధగోపురమిలకున్
నాపున్నము కలిమిచేతను, కాపురమున్నట్టి నెలవుగాబొనర్పన్. ౨౮

మ. [illegible] వరా [illegible] నిమేఘల [illegible]ంగోరంబుగా నామూర్తా
నవలామిన్కులు మిన్నగెన్కులిలో నా శీకనాళచ్ఛటల్
నివ్వరాప్తా[illegible] గోని మేపుదురు హాళింగేళి హాసాళికిన్
భువనాళిక నిచిత్రవైభవము [illegible] బొల్వారు నవ్వీడునన్.

చ. మొలకపసిండి జీనసనము [illegible] మేడలయందు బొ్రిడలై
కులుకుచు నాత్మనాయకులఁగూడి శ్రమంపడియున్న పిన్నరా
చెలువల గుబ్బచన్నవల జిప్పిలు చెమ్మటలార్చుచున్ స్వధునీ
జలజసుగంధగంధిలవిశంకట మందగంధవాహముల్ 3

ఉ. మెఱుంగుకడాని [illegible]ంగరపు మేడల రేల్విహరించు చేడియల్
బిఱబిఱఁ జెంతనున్న శశిబింబము గాంచి నిజాస్యలక్ష్మిని
త్రతిహరియింపఁ [illegible] తస్కరుఁడంచును ముష్టిఘాతలన్
మాటిమటిన్ జేసాగ జండ్రినకు మచ్చఘటిల్లెను నాఁటినుండియున్. 3

సీ. మాగజంబులు పాసముద్భవజంబులు గాఁగ విమలాశ్వములు తరంగములు గాఁగ
జనపరంపర జలజంతు సంతతి గాఁగ లలనలు విద్రుమలతలు గాఁగ
సౌవర్ణసౌధముల్ సైకతంబులు గాఁగ దేవతాభవనముల్ ద్వీపములుగ
తూర్యనాదములు నిస్తులఘోషములు గాఁగ నీలభిత్తికలు శైవాలములుగ
క్షీరసోపాన పంక్తులు ఫేన పుంజములు గాఁగ దిగ్భువనాద్భుత సమగ్ర
వైభవంబున ననయంబు వరలు వారిరాశిచందంబు పూని యా రాజధాని. 3

ఉ. హాటక దివ్యరత్న ఘటితావృతమై దివిలో [illegible] బ
లో[illegible] వైమాన[illegible] పుణ్యాత్ముల నిమ్ముల [illegible]మించు మి
న్నేటిత[illegible]గ మాలికలు [illegible] క్రీడలు సేయు ఖేచరీ
పాళిల గంధలోలుప [illegible] పట్టణరాజము నందు [illegible]. 3

సీ. అంభోధిశయను బాహాంతరంబును బోలె [illegible] కమలాధివాసమగుచు
నమరావతీపట్ట[illegible] రాజముం బోలెన నిమిష సంచారహారి యగుచు
వనజాయత[illegible] స్తనభాగము బోలె [illegible] భ్రాజమానమగుచు
[illegible]బృందావని బోలె [illegible] స్థలిఁబోలె [illegible] సద్వచః కాంతనగుచు
భూరిద్ధి [illegible] ముం బోలె పుండరీక, [illegible] భాసమానమై క్షమలభవుని
సవనము బోలె ఁబరమహంసవ్రజాఢి, [illegible] షోయాంబురాశిదనర్చు

శా. జంభారాతిక్షరాగ్రి జాగ్రదురువజ్రి కరా [illegible] రాహాతిన్
స్తంభీభూతములైన భూమిధరముల్ [illegible] సిత్తచే

నంభోగానసకేశి వజ్రిఘనఘనాపాప్తి నభ్యోప్తుల
తుంగ్రపీఠ్రగాల్పసగాన తద్పుర నరేంద్రసుంగోల్వఁ బోలుంగాము. ౩౫

క. అయోధ్యాపురి వాసజనము, లాయోధ్యారంభ వయఃఖచ్యుతుల్ ద్రుసరాగం
బయ్యైనను ఘోరకములపై, కయోధ్యనకు కాలు ముప్పుకరణించెల్లన్. ౩౬

గీ. సకలదనరాశిపోషితస్త్రీ సంచరించి, తనకుభాగ్యంబిక దెచ్చెఁ గాకనని చూడ
జలజసంభవుఁడే పాటి చదువ కాఁడ, లంచుఁదిగదుసు రప్పురియగ్రిహి ప్రజలు. ౩౭

క. సర్వజ్ఞశిఖామణులరి, గర్వవిదూరులు తపోవిఖండనులు కళా
ధూర్వహులునను సమస్త్రోతు, లుర్వీజనులుర రాజులొప్పు నయోధ్యపురిన్. ౩౮

గీ. ధనముబుధులకు నిడి పేరుగనిన మేము
ధనదులము గాక యొకనూ లందవధనంబు
దాఁచుకొన్నాడు కుబేరుఁడే ధనదుఁడంచుఁ
గేరుదురు నాటికన్నేటి యారుభవులు. ౩౯

మ. హరిమే పొద్దు భుజాగ్రపీఠమున గాయల్ గాయఁగా మోఁచియుఁ
శిరంద్రిస్మరుగాని కానిపాలముందానున్న పండింపనే
మొలకుం దెల్లనిబట్ట గానమయిసీమ పొద్దుగల్ ద్రాప్యనా
వాలియంచున్నర సింతు రందు నయోధ్యాక వణిజుల్ కృష్ణగుల్. ౪౦

గీ. కన్యలరాగారలు నీలకేశలుహీర
రజలునకొంక నఖరలు రమ్యబింద్రు
మాంద్రములు సువర్ణ విగ్రహంబులు చాటివారి
సతులు నాని నుడు కాంచన ప్రతిమలౌర. ౪౧

సీ. తమనెమ్మొగముల చెల్వము నడునను సరణిఁగమ్మని తమ్మివిరులొసంగి
తమవాలు జూపులందము పూనినడయను కరణిఁ జక్కని నల్లకలువలొసంగి
తమవాతెఱల సొంపుదాల్చు నిడియనుజాడ వాడింపు బంధూకముల నొసంగి
తనుదంతపంక్తి చందము జెందు నిడియనుపొలుపున గుందమొగ్గలను నొసంగి
తమనఖరసాక్షి నాసాపదముల గొనుడు
గాంచు నిడియను క్రియ గేత కములు పొన్న
పువ్వులు చంపకములును జెందొవలు నొసంగి
విటులు నలరింతురి పుష్పలావికలు వీట. ౪౨

సీ. తమమొగంబులు సరోజములంచు జేరి నాసలు చంపకములంచు మురగు తేంట్లు
తమకళ్ళెదవులు బింబములంచు జేరి మైసౌరభంబున చిల్కచనుకుముల్గ

దమరోమలతలు నాగములంచుఁజేరి కన్బొమలు విండ్లని పొంచు నెమలిగములఁ
దమకరంబులు పల్లవములంచుఁ జేరికొప్పులు మొగుళ్లని యొ[illegible]లుపికములఁ
గాంచి కిలకిల నవ్వుచుఁగనక కంక
ణారవంబులు చెలఁగబిట్టాచిఱాపులుఁగు
మొత్తములఁబోలుదురు పాంథచిత్తములు చ
లింపనాప్రాంతశాలిపాలికలులీల. ౪౩

క. ఆనగరమేలు మేలుగ, మానితకీర్తి ప్రతాపమహిమోన్నతుఁడై
దీనజనావనరతుఁడై, దానకళామహితుఁడగుచు ధర్మజుఁడెలమిన్. ౪౪

సీ. సర్వసర్వంసహా ధూర్వహతాదృతకరికిరి హరిగిరి కచ్ఛపుండు
బహుకులాచల శిలాఫలకాగ్రభాగవినిక్షిప్త జయ శాసనాక్షరుండు
తతనిరంతరదాన ధారాప్రవాహానిశప్రపూరిత సప్త సాగరుండు
చండభండన సముద్దండవిక్రమ కళాఖండితాహిత రాజమండలుండు
జైత్రయాత్రావసర వినిస్తంద్రరణద
ఖంపభేరీ ధణంధణత్కారఘోర
వీరకాహళకారావవిచలితాష్ట
హరిదిభేంద్రుండు పాండవేయాగ్రజుండు. ౪౫

సీ. కువలయావనకళాకుశలుఁ డింతియకాని వివరింపఁజక్రవిద్వేషిగాఁడు
సతతసన్మార్గసంచారియింతియకాని రూపింప దోషాకరుండుగాఁడు
బుధజనప్రియకరాభ్యుదయుఁడింతియకాని శోధింపబహుళపక్షుండుగాఁడు
వర్ణితపరిపుష్ట వర్ణుఁడింతియకాని గణుతింపమలినలక్షణుఁడుగాఁడు
ఖిళిరయీతఁడు రాజుగాకిల నొకండు
రాజగుటకెట్లు దగునని రహిని సుకవి
రాజులును రాజులును బుధరాజులెన్న
రాజిలెడుఁదీవి నాధర్మరాజుదనర. ౪౬

సీ. చవిచెంతగూర్చిరద్విజిహ్వాకోటులగూర్చి బ్రహ్మహింసనబుద్ధి ప్రబలఁజేని
దువర్ణభూమి భృత్యోత్కటంబులనుగూడి యుగ్రుఁడై ప్రజఁద్రుంపకుండెనేని
పరమవాహినిగూడి పౌరుషమ్బరచెడి తిప్పలబడి తూలి తిరుగఁడేని
విసముకుత్తుఁబట్టివేఁడి చూపాదవంగ ధర్మశాస్త్రిపై తనరఁడేని
యభవునకు రాజశేఖరుఁడనెడు పేరు
దగునెగదయటంచుఁ గవిబుధోత్తములు సారెఁ

దనమహారాజ శేఖరత్వము గణింపఁ
దనరెఁజిరభోగ సురరాజు ధర్మరాజు. ౪౭

గీ. ప్రాణికోటుల దండించు బాలియొంటఁగఁ
జెప్పుడుసుమారకులను బంట్లనేలఁబోఁడు
గురుగదాస్వితుఁడై మూలగుంటుపడఁడు
నిర్మలాచార శీలుఁడౌ ధర్మరాజు. ౪౮

గీ. అనుహీపాల నహాళికబ్ధినువిజయ
నకుల సహదేవులనఁగ నన్నత బలాధ్యు
లఘల బుధబంధురక్షణో పాయవిదులు
నలుపు సుజన్ములప్రశాంతనయులుగలరు. ౪౯

క. అనలు ప్రసుతమ్ములు దనయానతి దప్పక సమస్తహరిదంత ధరి
త్రీసంఘసమితిగెలిచియుహీనపదార్థజములుదెచ్చి యియ్యఁగనెమ్మిన్. ౫౦

సీ. హరిప్రభాపూర హీరసోపానంబు నీలజాలక జాలలాలితంబు
వైదూర్యవిరచిత వలభికానికరంబు విద్రుమస్తంభ ప్రవిస్తరంబు
ఘనలసత్పుష్యరాగ ద్వారబంధంబు గోమేధికాన్విత కుట్టిమంబు
వినుతగారుత్మత వేదికారుచిరంబు పద్మరాగకవాట బంధురంబు
స్వచ్ఛముక్తాఫల చ్ఛటాచ్ఛాదనంబు
నగుచు వెలుఁగు సభాగృహాభ్యంతరమున
సకలబుధబాంధవామాత్యసహితుఁడగుచుఁ
గడఁకనాకనాఁడు పేరోలగమునసుండి. ౫౧

గీ. తనపురోహితుఁడైన ధౌమ్యునియనుంగు
ననుఁగుమారుని సకలవిద్యావిశార
దునివిశారదు నీక్షించి యనుపమాన
మృదుమధుర వాక్సుధాధార లొలుకఁబలికె. ౫౨

క. ధరణీసురద్వారకపురి, కరిగిజనార్దనుని గాంచియంతటిసేమం
బరసినిరాతంకగతిన్, సరగున రమ్మనుచు సెలవొసంగిన యంతన్. ౫౩

మ. చనియా భూమిబుధుండుగాంచెనదురన్ సంప్రీతచేతస్కుఁడై
ఘనగంభీర జలాంతరాళచలదుగ్రగ్రాహనక్రోద్రమున్
ఖనటమ్మాభరి ఝుళంఝుళారవవలత్కల్లోలనిర్ద్రమున్
జనహృద్వ్యాపర దిక్సముద్రము సరిత్సంయోగ నిశ్ఛిద్రమున్. ౫౪

సీ. ఘనులకపార జీవనముసంగెడుదాత మర్యాదప్పని మానఘనుండు
బహుతరకవిరాజ పాలనశీలుండు సతతమహోన్నత చక్రవర్తి
యురుమహీభృత్కోటికునికి పట్టగుకోటి మణికంకణోర్మికా మానితుండు
వర్ధమానానంత వాహినీ సహితుండు భువనాభిరామవిస్ఫురిత కీర్తి
యారసాధీశ్వరుండాత్మ నెన్నబాడ
శాశ్రయుండగు టేమి చోద్యంబటంచు
నెంచుచు ధరామరోత్తముండేగి భవ్య
సరణినల్లన ద్వారకాపురముచేరె. ౫౫

సీ. వలపుగొజ్జఁగినీటి సెలయేటిగమిదాటి ఘనసారకదళికా వనులుగడచి
చలువచెంగలువ బావులక్రేవ విహరించి దాకఁపందిరిచాల్పునరులనిలిచి
బలితంపునెత్తమ్మి కొలఁకుల కడడాసి పొదలుక్రొవ్విరి మల్లెపొదలుదరిసి
గుజ్జుతేమావి ప్రోవులనీడవసియించి గున్నసంపెఁగతోఁట గుంపులారసి
పారిజాతమహా పాదపచ్ఛటాని
రంతరోద్యాన వాటికాభ్యంతరేందు
కాంతమణిపటికాగ్ర భాగముల మెలఁగి
ద్వారకాపుర ఘంటాపథమునఁ జనుచు. ౫౬

సీ. కనకనిర్మిత శతాంగములు నిరీక్షించి యలమేరుశిఖరంబులని తలంచు
మత్తద్విరదరాజ మండలంబులు చూచి యంజనాహార్యంబులనుచు నెంచు
చంద్రకాంతోపల సౌధముల్ గనుగొని హారగిరికూటంబులని గణించు
బహుళసమున్నత ప్రాకారములు గాంచి ఘనచక్రవాళాద్రులనుచు నెన్ను
దివ్యమాణిక్య దీప్తి దేదీప్యమాన
దేవతాగార గోపురాదికములరసి
రోహణక్ష్మాధరములని యూహసేయు
పరిమలానంద హృదయుఁడై బ్రాహ్మణుండు. ౫౭

గీ. అట్లుపురవీధిజని మురహరునినగరు
చొచ్చిమోసల నిల్చియచ్చోటనొక్క
చారునీక్షించితనరాక శౌరికెఱుఁగఁ
జెప్పుమని పంపనతండేగి నప్పుడవల. ౫౮

సీ. బహురత్నదీప ప్రభాభాసమానంబు కనకపంజర శారికా శుకంబు
పటుతరరతిబంధ బంధుర ప్రతిమంబు గోమేధికోజ్జ్వలత్కుట్టిమంబు
ధళధళత్కాంతి నిర్మలతరాదర్శంబు కస్తూరికాగంధ గంధిలంబు
ఘనవీటికాపేటి కాజాలరమ్యంబు హిమవారిపూరిత హేమకలశ
మతులసౌరభ్య సంవాసితాభ పారి
జాతభూజాతకుసుమ సంఘాతరచిత
హారిశృంగార మహితశయ్యాతలంబు
నగుచు సొగసీను కేళీగృహాంతరమున. ౫౯

చ. జిగిబిగిపట్టుపట్టెనును జీనితలాడయు పక్కదిండ్లు సొం
పగు విరిపాన్పు పూసురటి యాకు మడుంగులు సంగు చుంగడుల్
సొగసులు గుల్కుచుండ నవసూత్రపు బొమ్మలు గ్రాల లీలమే
ల్పగడపుగోళ్లదోయి తెరబంగరు మంచముమీఁద వేడుకన్. ౬౦

సీ. కనకకంకణఝుణత్కారంబు వెలయంగ భోజకన్యక పదాంబుజము లొత్త
నిద్దంపుతెలిమించు టద్దంబు కైకొని నీలిచి సాత్రాజితి నీడ చూపఁ
జరణమంజీర నిస్వనములు చెలఁగ జాంబవతి మాణిక్య చామరము వీవ
జెడఁగు క్రొందెలిమాకు మడుపులు గొని మిత్రవింద సువర్ణపు రంపు విడెము సంగ
లీల భద్రసుదంత కాళిందిలక్ష
ణయును మొదలగు వరపద్మనయనలూఁడి
గములు గావింప సుఖగోష్ఠిఁ గ్రాలు మంజు
బృఘుయశస్ఫూర్తి గోపాల కృష్ణమూర్తి.

గీ. అపుడు చారుఁడు హరి చెంతకరిగి మ్రొక్కి
దేవ పాండవులను పభూదేవుఁ డొకఁడు
వచ్చి మిము దర్శనము సేయ నిచ్చగోరి
యొత్తి దనరార మొగసాల నున్నవాఁడు. ౬౧

క. అని విన్నవించుటయును
వనజదళేక్షణుఁడు శయ్య వెళమువిడిగిన
య్యానభూసుర వరుచెంతకు
జనిచినయంబె నయ మ్రొక్కి సరతమిహాలికన్. ౬౨

ఉ. ఆమహీసిద్ధ రాస్వయమ సంగార్థవపూర్ణ విభావతి పరమా
ప్రేమ మెలమిగా దోయి గాని [illegible]

ధామముసొచ్చియచ్చట నితాంతహరిన్మణి భద్రపీఠికం
జామరసాయతాక్షుఁడు మువంబున నిల్పి సపర్యలిచ్చుచున్.

క. విప్రవర పాండుసుతు లిం
ద్రప్రస్థపురంబునందుఁ బ్రాభవలీలన్
సుప్రీతినున్న వారలె
క్షిప్రంబునమాకుఁదెలియ జెప్పఁగవలయున్. ౬౫

ఉ. నేమమెప్రాజ్ఞ గాస్తనగ సేతు హిమాచల మధ్యభాగ భూ
గస్ఫురమిత లేంద్ర మస్తకవిభూషణ దివ్యసరోజరాగర
త్నామల దీప్తిదీపిత పదాంబురుహాభిగతాభియాతికిన్
సామజఘోటకప్రముఖ సాంద్రవిభూతికి ధర్మసూతికిన్. ౬౬

క. సామజ హయరథభటము, ఖ్యామిత చతురంగబల సమన్వితరిపురా
డ్భీమునకున్ భీమునకున్ నమ్మంబుగదయ్యె ప్రియ ... చక్రునా. ౬౭

క. దుర్జనరి పురోద్భటుదమ
ఘార్జిత విక్రముఁడు నృపజనోత్తముఁడు నయో
పార్జిత విమలయశుండ
య్యర్జునునకుఁ గుశలమే ధరామరవర్యా. ౬౮

క. కులకుధరసద్యశో ధృతిభా, క్కులకు మహోశిరకిరణకుల జలధిశాం
కులకుఁ బ్రతాపాంకుజాలకున్,కులసహదేవులకు మిగుల గుశలంబుగదా.

క, కాంతాజనరత్నముల, శాంతిమహాధర్మమతులు జననుతచరితల్
కుంతీద్రుపదతనూజలు, సంతసమునన్నవారెజగతీదివిజా.

సీ. నావుడు విశారదుఁడువల్కె నలిననయన
తావకీనకటాక్ష పీక్షావిశేష
మహిమనచ్చోటవారు సేమమునసుండి
మిమ్మునరయంగ నిటకుఁబంపించినారు. ౭౦

క. నీవనితలకును నీకున్, రేవతికిని హరికిరోహిణికి దేవకికిం
బావనగుణుఁడగు నవ్వసు, దేవునకున్ భావుకంబె త్రిదశేంద్రనుతా. ౭౧

గీ. నారదాది మౌనినాయకుల్ గనలేని
నిన్నుఁజూడఁగంటి నేఁడు సకల
పాపములునశించె భాగ్యరేఖలభించె
సంతసిల్లెమది యనంతరూప. ౭౨

ప్రథమాశ్వాసము

క. సీమహిమ మెన్న పరమేష్టి, తామహసుత్రామశైల తనయాధిపము
ఖ్యామరవరులకస్సైనం, దామరస దళాయతాక్ష దనుజవిపక్షా.

వ. అని మరియు న్నిట్లని వినుతింపం దొడంగె.

రగడ. జయరమాకుచకుంభ కుంకుమ సాంక వాంకిత నిజభుజాంతర
భయదవక్రనిరుద్ధయూథపపాలనాతి కృపానిరంతర
నందగోపకుమార సనకసనందనాది మునీంద్రపూజిత
మందరోద్ధర లోకైక కారణమాన నియ్యాయశోవిరాజిత
భోగికన్యా విమలహృదయాంభోజ మత్తమిళింద నాయక
రాజమాన మహాతపోధన రాజశర్వాద భీష్టదాయక
రాధికాముఖ రాధరామృత రసగ్రహీతి విపాన కౌశల
సాధుసజ్జన సముదయావనసార కరుణాపూర్ణ శీతల
భానుకోటి విభావిభాసిత భవ్యకౌస్తుభ మణి విభూషణ
ధేనుకాసుర దర్పహరణ సుధీజనప్రియ మృదుల భాషణ
సతత వితతపి చంఛమండిత సరసిజాతభవాంబుకుండల
అతులపంకజరాగమణిమయహారినూతన మకరకుండల
మకరకేతనదర్పణ ప్రతిమానమానిత మృదుకపోలక
వికటశకట ఖరాద్రికాసుర వీరభంగాశ్రయ విభాళక
వల్లవీపరిరంభ సంభ్రమమానఘనమానసమగ్రకౌతుక
మల్లయుద్ధ కళావిజృంభణ మర్దితచాణూరాది మూషక
లోకనాయక సత్యభామాలోల నీలాహృదయరంజన
భీకరాహవరంగ రంగత్పృథ్వీపాలాన్విత రిపువిభంజన
నిరుపమాన విహారనవనవనీత చౌర్యకళావిశారద
హారిహాటకాభ్రవిభానిభాంకలితాంగ రుగ్జిత నీలనీరద
మదనకోటివిలాస భాసుర మానినీమృదు హృదయతస్కర
త్రిదశపతివృషభవ జాంబవతీసతీవదనాబ్జ భాస్కర
కాళియాహి ఫణాపటిస్థల కల్పితానమలాస్యఖేలన
శీలపరిధానప్రియానునిత్యజనసజ్జన భక్తపాలన
దేవదేవమహేశ కేశవ దేవకీ వసుదేవనందన
పావనాంగవిలిప్త దివ్యజవాదికా మృగనాభి చందన
దివ్యపశుకుల మిళితయమునాతీరనీపవన విహారణ

భవ్యనిజచరణాబ్జ సేవకపటలి దుష్కృత భయనివారణ
వాసుదేవముకుంద మాధవ వరదనారాయణ జనార్దన
వాసవార్చిత కృష్ణమురహరవనజనాభ సురారిమర్దన
ధరణిధరధర విపుల వక్షోంతర నిరంతర విలసదిందిర
తరణిహిమకర నయన దామోదర మహావైకుంఠ మందిర. ౨౪

వ. అని వినుతించి వెండియు నిట్లనియె.

గీ. దానవాంతక వినుము నీ మేనమామది
యతనిసుతను మిమ్ము దర్శింప నాత్మఁగోరి
యొరిమె నువ్విళ్లూరుచున్నవాఁడు
వచ్చునతఁడింతలోన నీచెంతకలమి. ౨౫

క. గోత్రారి ముద్దుకొమరుఁడు
శత్రుని షూపనుఁడపార సౌందర్యకళా
గాత్రుఁడు మీ కృపకాతఁడు
పాత్రుం డగుఁ గదయ్య పరమపావన చరితా. ౨౬

క. నరనారాయణులను మునివరులిరువురిజ్ఞానుఁడు నీవు వసుధాతలమున్
బరిపాలించుటకొఱకై, కరణింబ్రభవించినారు కదయదుతిలకా. ౨౭

గీ. అనిన సంతసిల్లి హరియమ్మహీసుర
వరునకమిత దివ్యవసనకనక
మణివిభూషణాది మహితసువస్తువుల్
చాలనొసఁగి సెలవొసఁగ గుటుయును. ౨౮

క. మప్పితిగొను కౌతుకమున, నువ్వాంగుచు ధారుణీసురోత్తముఁ డచటన్
గుప్పున దరలి సుఖోన్నతి, దప్పక తన మొదలి రాజధానికిఁ జనియెన్. ౨౯

వ. చని తనరాక కెదురుచూచుచున్న ధర్మరాజుం బొడఁగాంచి యిట్లనియె.

క. మనుజేంద్ర వీడు పంపున
జనితాని రయంబ ద్వారవతికేగి ముదం
బున సంకోక దివ్యనికే,
తనమున శ్రృంగారలీలఁ దనుకొత్తంగన్. ౩౦

సీ. అంతిచెంగొంగ విరుసనుసు గంధుసుబోలెనొసలకస్తురి రేకపసఁబొసంగఁ
దటివెలుగుల్ తెగడుచుంపు మెఱుంగుడీగె యుఁబోలి వినవంగ వస్త్రాలు మెఱుఁగుసీన

తొలిమిఁ దుదయుండు నళినబంధుఁడు వో లెఁ గాంచనమణిమకుటంబు గలుగువాఁడు
రత్నవేదికయందు రంగవల్లులవోలె నవమూర్తియగు చేతులెత్తి వెలయ
కటకకంకణము గ్రీవాకనకకుండ
లాద్యలంకారములు తద్దయు రుచిఁ జూప
సత్యభామాది పట్టంపు సతులఁ గూడి
యొఱపు రాణింప శుభలీల నున్నవాని. ౨

సీ. తెలిదమ్మిరేకులఁ దెగడు కన్నులవానిఁ దొగలరంజిల్లఁ జను ముద్దుమొగమువాని
మించుటద్దము మించు మెఱుఁగుఁ జెక్కులవాని కోదండరేఖల గిల్కు బొమలవాని
చిగురుటాకులఁ బోలు చేయిదమ్ములవాని గురుకవాటము గేరు నురముఁవాని
గజతుండముల నెన్ను భుజదండములవాని బింబోపమానాధరంబువాని
నవ్యచంపకముకుళాభ నాసవాని
కంబునీకాశ చిరగళంబువాని
హరిహయశిలాకలాప దేహంబువాని
భావజవిలాసు శ్రీకృష్ణుఁ గాంచి. ౩

వ. అట్లు గనుంగొని సముచితప్రకారంబున.

గీ. ఎలమి నతనికి మీ సేమ మెఱుఁగఁ జెప్పి
యతని సేమంబు చిత్తముగ నరసి పద్య
వసన మణిభూషణాదులు వన్నెఁ గాను
చేతఁ గొనివచ్చినాఁడ మీ చెంతకిపుడు. ౪

క. ఓ తండ్రి వినుము నెయ్యము మీ యంగనయ్యుఁ గుఱుచు విభుండు మీ సేమము వి
మాఱు వేఁడుగన నడుగుఁడు మిఁ, పెండ్లాంచు తలంపు లేక విని యుండఁగన్. ౫

గీ. అనిన నుత్సహించి యా నృపాలాగ్రణి
యతనిఁ గౌరవించి యనుచుటయు ర
యంబ యాద్రోమ రాగ్రిగ నేగుఁడు జన
సదనమునకు సంతసమునఁ జనెను. ౬

వ. అని శౌనకాది మహామునులకు రోమహర్షణాత్మజుండు వక్కాణించిన వారలు తని నవ్య కథావిధానం బెట్లని యడుగుటయును.

మ. యమునాతీరనికుంజసంజవననిత్యాస్పందక్రీడాధికా
వమణీకీనపయోధరద్వయ పరిరంభ ప్రశస్తాంగకుం

కుమపాటీర మృగీమదోల్లసిత వక్షోభాగ దాక్షాయణీ
రమణాంభోజభవామరేంద్రవినుత ప్రాజ్య ప్రభావోదయా.

క. అరిపృతనాసమవర్తీ, సురసముదయ చక్రవర్తి సుగుణస్ఫూర్తీ,
శరదంబుదనిభకీర్తీ, పరిహృతభువనార్తీ పతితపావన మూర్తీ.

మాలిని. సజలజలద నీలాశాంతకుంభోరుచేలా
త్రిజగదవనశీలా దీనమందారసాలా
కుజనకుల విభాళా గోపికాకేళిలోలా
వృజినహరణమూలా వేణుగానైకలీలా. ౮

గద్యము. ఇది శ్రీమజ్జగన్నాయక దేవదివ్యకృపా నిరీక్షణాసంలబ్ధ సారకవితావిచిత్ర కౌండిన్య సగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర సకలవిద్వజ్జనవిధేయ జగన్నాథ నామధేయ ప్రణీతంబైన సుభద్రాపరిణయంబను శృంగార రసప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.



శ్రీ

సుభద్రాపరిణయము

ద్వితీయాశ్వాసము.

శ్రీమత్పురుషోత్తమపుర, ధామసమిద్ధానుదనుజదమనవిరామా
ధీమజ్జననుత సుగుణో, ద్దామ జగన్నాథ సామద్దైవలలామా. ౧

వ. అవధరింపుము శౌనకాదిమహామునులకు రోమహర్షణి యిట్లని చెప్పం దొడంగె
నట్లు విశారదుండు ధర్మరాజుచేతననుజ్ఞాతుండై తనగృహంబునకరిగి మరునాఁడు
నవ్యసాచికడకుం జని మంతనంబున నతనితో నిట్లనియె. ౨

గీ. పార్థ ధర్మజుండు పనుప ద్వారక కేగి
భూరితేజుఁడైన శౌరిఁ గాంచి
వారి సేమమెల్ల నారసి పిదపమీ
సేమమెల్ల నెఱుఁగఁ జెప్పుటయును. ౩

వ. అమ్మహాపురుషుండు మందానందకందళిత హృదయారవిందుండై యనేకధనకనకమ
ణివిభూషణాంబరాదికంబులు నాకొసంగి పుత్తెంచిన వచ్చి ధర్మరాజునకు నాయనుజు
లవృత్తాంతం బెఱింగించితి నింకనొక్క విశేషం బెఱింగించెద నాకర్ణింపుము. ౪

క. ఆకృష్ణప్రభుసోదరి, రాకామిహికాకరాభి రామాననభూ
లోకాతీతగుణాన్విత, ప్రాకటరుచి నలరుగద సుభద్ర యనంగన్. ౫

క. రాజకులతిలక వినుమా, రాజముఖీమణినిఁ బొగడ రాదింతయు నా
రాజీవభవులకైనను, రాజీవభవునకునైన రాజసలీలన్. ౬

సీ. చిలుకలకొలికి ముద్దులగుమ్మ వన్నెలగని యపరంజిబంగరుసలాక
తలిరుజొంపపుమావి వలిగప్పురపుదిన్నె కలువమిటారిరంగుల కొటారు
తలపుగస్తూరి లప్పతోలు కరిగొమ్మించు కప్పుగొజ్జెంగ బంతి తమ్మికొలను
తళుకువజ్రపుబొమ్మ తెలిముత్తియపుగోవ పగడపుటీవ సోయగపువాఁక
కడిఁది వెన్నెలనిగ్గు చెంగలువబావి
చికిలిక్రొమ్మించు టద్దంబు పికిలిచెండు
నాగ నలరారు నయ్యోలనాగ బాగు
పొగడ నలవియె వేనోళ్ల భోగికైన. ౭

ఉ. దాని ఘనాఘనద్యుతి వితానస దృక్కచభీమరీచికిన్
దానిధళద్ధళత్త్రనులతాతి తతాభినుత ప్రభాళికిన్
దానిధగద్ధగద్రుచిని తాంతవిరాజికపోలపాలికిన్
మానవనాథ యెట్టిదృఢమానసులైనఁ జలింపకుందురే. ౯

మ. రతిరాజోజ్జ్వల మోహనాస్త్రము రమారామా తనూజాతసం
చితలోకాద్భుత జీవనౌషధము రాజీవాంశుగారామసం
స్థితదివ్యప్రసవాభ సౌరభ మిళద్దేవద్రురాజం బహా
శతపత్త్రాయతచారునేత్రఁ బొగడన్ శక్యంబె యెవ్వారికిన్. ౧౦

గీ. పద్మినీజాతి కీల్జడ చక్కికైన
నంబుధరవేణి లేఁగానుసారికైన
ముగుద ముద్దుమొగంబు సోమునకునైన
గణుతియొనరింప శక్యంబు గాదు సుమ్మి. ౧౧

సీ. సకియముద్దుమొగంబు చంద్రబింబ మెసుమీ నెరిదృక్చకోరముల్ నిలిచియుండ
తరుణిచన్గుబ్బలు తమ్మిమొగ్గ లెసుమీ చూచుకభ్రమరముల్ సొంపునొసఁగ
వనజాక్షిపొక్కిలి వల్మీక మెసుమీ రోమలతాభోగి రూఢిఁజూపఁగ
బాలికామణివేణి నీలాంబుద మెసుమీ శృంగారరసవృష్టి చిలుకఁబోడఁగ
నహహా మనుజేశ యత్తలిరాకుబోడి
సారసౌందర్య మమరభుజంగయక్ష
గరుడగంధర్వ కిన్నరాంగనలకైన
ఖచరవరవర్ణినులకైనఁ గలదె చెప్పుమ. ౧౨

క. నడుమందము సైకతపు నె, న్నడుమందము తేటిదాటునకు దీటగుఁ గీ
ల్జడచందము తద్దయు నె, వ్వడిజిందము దెగడు గళము వరలుఁ జెలికిన్. ౧౩

సీ. చంద్రవిస్ఫురణంబు సన్నగిల్లఁగఁ జేయు నెలతనవ్వును మేను నెమ్మొగంబు
సారంగముల తిరస్కారంబు గావించు మెలతచూపులు నడల్ మెఱుఁగుదురము
చక్రంబులను భంగసరణి గ్రిందొనరించుఁ బొలఁతిగుబ్బలు కటి పొక్కిలియును
హీరంబుల గరంబు నిసడింపఁగఁ జూచు గలికిపల్ చాల్పును గౌను నాఁబు
నవనినాయక యాభువనాబ్జతాక్షి
నవవిలాసకళాసముస్నతి సనమున
చెలువనగుదుగ సమమున తెలుఁగు గెలుపు
వలఁతికైనను గణుతింపఁ దలఁప గాదు. ౧౪

ద్వితీయాశ్వాసము.

శా. ఔరా సారసలరాజు కొప్పు చెలికొప్పారుం బయోభృన్నిభా
నీరప్రస్తరశైవల భ్రమరికా శ్రీలక్ష్మి విడంబించి మ
ఞ్జారే సారెవిసార సారసతటీ తాసంగభృంగాంగ భూ
నారాచోత్పలకైరవోత్కరము సెన్నంజాలు దృగ్జాలముల్.

గీ. కనులమయ్యాంతి ముద్దుమొగంబుఁ దోఁచరేఁ, గెలువఁజాలక రేకెత్తి సరిఁ గుమురిసి
విచ్చుటయు నీరజంబయి పిచ్చలించి, తరుణియనుగులునట్టుక తపలమంచు.

ఉ. చందురునందు కందు జలజాతమునందు రజోవికారమున్
జెందగ ముద్దొనర్చి సరసీరుహ గర్భుఁడు లోఁ గ్రహించి యా
నిందమరల్పఁ గోఁదలచి నెఱపులో నకలంకమైన యా
సుందరి ముద్దుమోము చోద్యముగా సృజియించెఁ బోలు నిప్పుడు.

సీ. ఉవిదకన్బొమలకు నోడి సింగిణివిండ్లు వడివంగి శరమూని యడలఁ బొచ్చె
సకియనాసకు నోడి సంపెంగపూమొగ్గ విచ్చి మొగ్గవోయి గచ్చు సరిగి
చేడె పల్వరుసకు నోడి వజ్రపు ఫలాలు పుడమి సప్పళ్ళై యుడిగియుండె
యువతి కెమ్మోవికి నోడి తామర కెంపు బిట్టు తాపసంబూని చట్టుపడియె
జలజముఖి కీన్నులకు నోడి చక్కిలములు, పలు దవంగుల నడిగన బడఁగ నలిఁగె
లోనుపడియుండె నయ్యారె లోకవరుతెరుఁగ, సతిప చెలిసోయగంబు చెప్పనలవిగాదు.

క. ముకురాభవదనచెక్కులు, ముకురంబుల గరమువలిలి మాయఁగఁజేయున్
సకియగళము దరములను, త్సుకత మొయిందెల్ల పుచ్చి సుడిపడఁజేయున్.

గీ. రతిమనోభవ కేలి కారామపూత, లతలు సతబాహువులు బిసలములు మెయి
లసమసాయక కాసారబిసము లతివ, భుజములిం బాటములు శోభనంబులు నవ్వెనిల.

క. చెంగ్లుక్ మేలిమిబంగరు, గింగ్లుక్ గజనిమ్మపండ్లు గిలిగింతలుగల్
గుండ్లుక్ వనితామణికా, లిండ్లను నరిగాఁ గదమహింవఁ జాలదు.

ఉ. పాక్కులికల్గునట్ వెడలి పొంకపుకెంజిగురాకు మోవి ను
ఞ్జక్కెరలప్పకై సరవి జాగిపథంబున నున్న గుబ్బచ
ఞ్జక్కపదోయిఁ గాంచి చనఁజాలక నిల్చిన తీనుచాలు నా
జక్కెరబొమ్మ యారువిల సద్గతిమీరు ఘరాపురంపరా.

ఉ. నిద్దపుజాలువారు పసిడి నిగ్గులనెమ్మొము తమ్మికెంపుల
న్నుద్దుజొకారపుం దొగరు మోవిను దావళ్ళ సంభ్రమాఁచే

దవ్వబెడంగు జిన్నవయు దానొవరించు విధాతయద్దిరా
దద్దిర మెల్లగూర్చి వనితామణి నెన్నడు మెట్లొనర్చెనో. ౨౨

క. జలధితరంగావళుల, వ్వాలతుకవళులను జయింపఁజూని జనత్వం
బలరారె నెగసిపసుచుం, బలుమారు గడఁగి సొంగపడియడఁగెఁజుమీ. ౨౩

సీ. శుకవాణిజఘనంబునకు మిట్టుకల్లముల్ గలయిలతులయని పలుకరాదు
బిసబాహపిఱుఁదులకిసుమంత లేసెయా ప్రలినంబులెనయని పోల్పరాదు
తరుణిపెంవోడలకుఁ బోరయాడిబిగిచెడు ననటికంబంబు లీడనఁగరాదు
నాతిజంఘులకుఁ గృణపాత్రియమగు శాలిగర్భముల్ దొరయని కాంచరాదు
మగుదమీఁగాళ్ళకప్పుల ముచ్చముడఁగి, యెడఁగుతాఁబేళ్ళజతయని నుడువరాదు
చెలియపదములుగాఁ ఁక్కి డళముకొనెడు, చిగురుటాకులు సరియని చెప్పరాదు,

శా. ఆహా లుండెలికన్ను దామరల డాలాకప్పు పెన్గొప్పులీ
లావాటంపుగఁ బాసిబంగరపు మేనా ముద్దునెమ్మోము జా
నావిన్నాణపు గబ్బిగుబ్బగవ సౌరాకావి క్రమ్మోవి తీ
రీవామాక్షులయందు గల్గనుసుమీ యీరేడులోకంబులన్, ౨౪

సీ. తలుకులేఁ జెక్కుటద్దముల ముద్దులుగారు నెమ్మేన నహరంజి నిగ్గుదేఱు
పలుకులఁ గప్పురంపు పలుకులుమ్మడిబారు వాతెరనమృతంపు వరదవారు
చూపులవిరిగల్వ తూఁపులుప్పతివాఱు వేనలిశృంగార దృష్టిమీఱు
పొగరుగుబ్బలనామ పొరిఁబోరి బైబాఱు నగుమొగంబునఁ గళల్ నిగిడితూఱు
సహజకృపచంద్రయుజ్జ్వలరాలి సొరు, సౌరవరవణిజనులకైన నౌరగేందు
వదనలకునైన గలుగ దివ్యసుధగలుగు, చేడియో జాడగుదురం మఁ జెప్పనేల. ౨౫

గీ. అర్జునాకృతినలరుఁ జెల్వారుమేను, కృష్ణరుచిగాంచె నాకబరీభరంబు
విజయశంఖాకృతిఁదనర్చె వెలఁదిగళము, బాల నిసుఁబోలె మీనత్త పట్టివగుట. ౨౬

క. బంగరుబొమ్మతెఱంగున, రంగున బొంగారునక్కు రంగీదృశతో
సంగతిమొనగూడని నీ, శృంగారంబేల మేని చెలువంబేలా. ౨౭

శా. ఓకందర్ప సదృక్షవిలాస వినుమో హాసోల్లసల్లింకేలయా
కోకద్వంద్వసమానపీనకుచయా క్రొమ్మించుపెందీవయా
పాకారాతి మణీఘృణీ చకచక ప్రస్ఫీత ధమ్మిల్లయా
రాకాచంద్రనిభాస్యయా మదవతీ రత్నంబు నీకొంపగున్. ౨౮

క. అని తెలిపి యతనినీడ్కొని, చని యొకవిశారదుండు నైజసదనంబున శ
జ్ఞానుఁడంతటనక్కాంతా, జనరత్నము చెలువు మదిని దలఁచి గోలుపడెన్. 30

ఉ. ఎప్పుడు గందుఁ గందు నలయిందుని నిందయొనర్పఁజాలు నా
మ్మొప్పులకుప్ప ముద్దుమొగ మొక్కట చక్కెరకమ్మదేనియల్
చిప్పిలు దాని వాతెర గజిక్కఁగనెప్పుడు పంటనొక్కుదున్
ముప్పిరిగొన్న మోహమున నూల్కొన నెప్పుడు గౌఁగిలింపుదున్. 31

క. ఎక్కడి సుభద్రద్వారక, యెక్కడ యీ రాత్రియెక్కడే నెక్కడహా
చెక్కిలి దెయ్యంబెక్కడి, మక్కువ గన్పించె నాదు మనసు గలంపన్. 32

ఉ. ఏలవసుంధరామరకులేంద్రుఁడు ద్వారకకేగ నేగియా
బాలిక చందమెల్ల సులభంబుగ నాకిట దెల్పఁ దెల్పినన్
వాలిక దానిపైని ప్రదు నామది యేల తపుల్కొనెన్ జగా
జాలి వెడందమై పొడువఁజాగె నహా యిఁక నేమి సేయుదున్. 33

చ. కడయిడరాని కూర్మి మదిఁ గ్రమ్మి యొకప్పుడు లోకించు చేనియుం
గడిభుజయింప సైఁపదరగంటను గూరుకు రాదు మాయురే
వెడవిలుకాని చేతి కురువిందపు బొమ్మయనందనర్చ న
ప్పడఁతుల మిన్నఁ గన్గొనెడు భాగ్యము నాకిఁక నెన్నఁ డబ్బునో. 34

వ. అని మరియును. 35

క. చింతాక్రాంతుండగుఁ గడు, సంతాపము జెందుఁ గుందుఁ జాలిన పలుకు
దాంతానంతలతాంతశ, రాంతవశీలంతకంత కగ్గలమైనన్. 36

మ. అలుకం గన్నుల నీరు చిల్కఁ బలుకున్ హాహా యనుం బిల్వకే
పలుకుం బాన్పున నొప్పురంచు బొరలున్ బైరాలకించున్ దిశల్
గలయం గన్గొను బల్వరించు బెదరున్ గాసిల్లు లోలోన గుందున్
జలయాఁచున్ గినియున్ సడించుకొను సంతాపాతిరేకంబునన్. 37

సీ. మగువ యాకారంబు మరిమరి యొకసెంచు నెట్టి సూఁడిదలిడ్డనీ సడించుఁ
జనవరుల్ మనవిచెప్పినఁ బరాకొనరించు నాగిరంబి చెయన్న నోకిలించు
నాదలిమేల్ రవణముల్ బడిబడి నెపలించు తమ్ములంబిడఁజన్న నుమ్మలించుఁ
బరిచారకులు మ్రోల బలిసియున్న సలించు మించుటద్దముగన్న సంచలించు
నదరిపడి లేచి నద్దెశలాలకించు, కలికి పొడకట్టెనని బయల్ గౌఁగిలించు.

పరవశత మీఱ సూరకై పలుకరించు, మదనశిఖాగ్ని దందహ్యమానుఁడగుచు. ౩౭

సీ. కలకంఠశుకశారికలధ్వానికలకులోఁగు కొదమతుమ్మెదచాల్పు రొదకువీఁగు
వలినాలిగాడ్పుపోఁదలసోఁకులకుఁ దూలుఁ జలువచెంగలువతావులకుసోలుఁ
గలువయనంగ వెన్నెలకాకలకుఁ దారువలపు బన్నీటిదాఁకలకుఁ దారుఁ
బలుకుగమావి మోఁకలకు బెగ్గిలికుందుఁ దెలిగప్పురపుబూదికిసుకుసెందు
సాతతస్ఫీత బలమనోజాతశాత, చూతకలజాత విశిఖసంఘాతఘాత
యాతనాధూతచేతోంబుజాతుఁడగుచు, భూతలాధీశుఁడిదుమలఁబొరలుచుండు

మ. వడియన్ గ్రాసము సజ్జగించి కపటవ్యాపారమేపార నె
వ్వఁడుఁ గీడ్పానపశబ్దముల్ పలుకుచున్ భూరిప్రియాలంకృతుల్
సఫలం జేసి పదార్థవాంఛయొకఁ బజ్జన్ లేక దుర్లక్షణం
బపరంగాక విరక్తినుండె మతిలేక చ్చో సభాదూరుఁడై. ౩౮

క. ఇవ్విధమునఁ గవ్వడియాఁ, జవ్వనిపైఁ దలఁపునిలిపి జాలియొసంగం
బువ్వవిలుకాని బాధలఁ, గ్రొవ్విరిలోలోనఁ గందికుందుమనుండెన్. ౩౯

గీ. అక్కడ సుభద్రయును దమయన్నప్రేమోల, నక్కజంబుగ విజయుని చక్కదనము
విప్రపుంగవుఁ డెఱిగింప వినిమనమున, నాశుభాకారు వరియింతు నాసపడిలి. ౪౦

ఉ. ఎన్నఁడు చూతునేను ద్రిదశేంద్రకుమార రమాకుమారులం
గిన్నరరాట్కుమారునిఁ బ్రకృష్టమనోహర రూపరేఖచే
బన్నమునొందఁ జేయఁదగు భవ్యతరాకృతి వానినిద్దపుం
బున్నమచందమామనగఁ బూనుముఖాబ్జము వానిఁ గవ్వడిన్. ౪౧

శా. ఆరాజన్యశిరోవతంస ముసమున్యత్ప్రీతి నక్కాఁగిటన్
గారా మారఁగఁ గూర్చిపేర్చు నెలమింగంపర్చుకేళీకళా
ధౌరంధర్యము మీఱ సెలుకొన సద్యస్సౌఖ్య లీలాపయః
పారావారమునందుఁ దేలెడుమహాభాగ్యంబు నాకబ్బునే. ౪౨

ఉ. ఆరయనాడు దివ్యమణిహార మహారజతప్రసక్తభూ
షారుచిరాంబరాదులును సారపటీరతుషారనీరకా
శ్మీరమృగీమదాగరులు చిత్రనికేతన వీటికాదులుం
గోరఁగనేల యానృపతి కుంజరు నెయ్యము గల్గకుండినన్. ౪౩

క. ఎన్నఁడిటువచ్చునజ్జనుఁ, డెన్నఁడు నను పెండ్లియాడు నింపొదవఁగన

న్నెన్నఁడు కౌఁగిటఁ జేర్చు, నెన్నఁడు నాకోర్కి దీర నెనసి సుఖింతున్. ౪౪

ఉ. ఆలలనామనోజుఁడు సమాదర వీలలనాగళంబునన్
మేలిమి తాళిబొట్టు రచియింపఁగఁ గట్టెను పాణిముత్తెపుం
బ్రాలు శిరంబుపై సురుచిరంబుగ నించిన యేనిగట్టురా
చూలికి నోలిఁ బూజలిడి వ్రేతలు నానర్చి కడంకఁ గొల్చెనన్. ౪౫

ఉ. అద్దిర నాకు వాని నెనరబ్బక యున్నఁ గడింద జాలిలో
దద్దవెడందనై పొదవి దర్పక బాణపరంపరాతిచే
నెద్దొసఁగుల్ ఘటిల్లునొ మహిన్ జను లేమని యెంతురో కదే
సుద్దులకేమి తమ్మిపువు చూలి తలం పెటులున్నదో కదే. ౪౬

ఉ. ఆ విభు చెంతకేగి వినయంబున నా తెఱఁగెల్ల జెప్పి రా
నెవ్వరి వేఁడఁ గొందు నటు లేగి యనంగులు విన్నవించినన్
నవ్వులఁ బెట్టి యయ్యవని నాయకుఁ డెగ్గుగ నెంచునే మొకా
దవ్వుల వార్త లేదవని తామణు లేద వెడంద లేడికిన్. ౪౭

సీ. ప్రియమాగ కమలరాజి బిరబిరన చటికా సెలవెల్వల పెట్టయేలవచ్చె
వచ్చియ మ్మ్యుఅవుగా విచ్చలనిడి నా సురేంద్రసూతి యొయ్యార మెలఁతిలిపెఁ
దెలిపిన నలరి యెంతే కూర్మి మెరయ నాహృదయమాతని మీఁద సేలతవిలెఁ
దవిలిన తెఱఁగు మంతనమున నొరులకు నెరిగింపఁ బోవ సిగ్గేల సాహసమె
సాహసముగాకేమి యిప్పేటి పొందు నాకు, గలుగు కోరకెట్ట మున్న రికల మెలఁగిన
మెలఁగఁ దగుఁగాక యుహహాయి వలపు నిలుప, నలవి యెయ్యటుంచుమరియున్న తిన
నయన. ౪౮

మ. కలయంగోరఁగ వుంగలింప దివురుం గాసిల్లుఁ గన్మూర్ఛయుంజె
గ్గిలు గెంగేల్ నునుఁ జెక్కునందిడుఁ దిశల్ గ్రేకంట వీక్షించు మైపె
ల్వేలఁబోవున్ బయలాలకించు వగచున్ వేసారు దూపిల్లు నా
దలయూఁచుం బలవించు నుస్సురను వంతెంగుందు నెంతేనియున్. ౫౦

క. అద్దముగ గ్గొనినొసలన్, దిద్దుకస్తూరి రేఖ తీనదన్నంబే
కొద్దిగ నేనియు కంటికి నిద్దుర గానదు విడెంబు నెరిగొన దెపుడున్. ౫౧

చ. చిలుకల గొట్టు నెచ్చెలులు చెంతకు వచ్చిన దిట్టుసూరకే
కిలకిలనవ్వ నంచలను గెంచుక రంబు రుచ్యకారికల్

వలికెన గుండుఁ దుమ్మెదల పాటలకుం దిగులొందు మనద్దిరా
చిలుకల కొల్కి యబ్బురపు జిత్తవికారము లెన్న జిత్రముల్. ౩౫

సీ. కలఁగుమత్త మయూర కలహంసకాకీర కలకంఠకంఠ హుంకారములకు
మలఁగు నానాసూన మకరందరసపాన ధావన్మధువ్రత తారావములకుఁ
గలఁకుఁ జందనశైల తటసమాగత బాలమందగంధానిలాస్పందములకు
నులుకు శీతమయూఖ విలసితకిరణౌఘ సాంద్రచంద్రాతపాసారములకు
తలఁగు నుద్దండ పటుగజాదంష్ట్రనిహిత, చండపుండ్రేక్షు కోదండదండగళిత
రతిమనోహరఘోర నారాచములకు, ముగుదమదినోడి యమ్ముద్దు చిగురుబోఁడి, ౫౪

క. అటులర్జునుఁడు సుభద్రయుఁ, బటుతర మోహాంధకార పరవశత మెయిం
గటకటఁబడుచుండిరి వ్వా, త్పటములను ద్వాహకాంక్ష బారిఁబొరిబెరయన్.

ఉ. అంతట నొక్కనాఁ డొక ధరామరవర్యుని గోవుఁ దస్కరుల్
సంతసమొప్పఁ గోలుకొనిచయ్యన నేగిన నాతఁ డెంతయున్
వంతగలంగి భీషణమును వక్త్రము నుమ్మడి మోఁదుకొంచు న
క్కుంతికుమారు మేడ కడఁ గుయ్యిడినన్ వినితత్తరంబునన్. ౫౫

గీ. మేడ డిగ్గనుఱికి క్రీడి విప్రుని డాసి, యతని మాటలెల్ల నాలకించి
వెరపుమార్చి పాండవేయాగ్రజుని మేడ, కేగి విల్లునమ్ము లెలమిఁ గొనియె. ౫౬

మ. కొని యాచోరులఁ ద్రుంచి బ్రాహ్మణునకున్ గోవున్ సమర్పించి గొ
బ్బున నేతెంచి కృతాంతుసూతికి నతుల్ పొల్పారఁగావించి తా
మును నెయ్యంబున జేసికొన్న నియమంబుం జెల్ప యొక్కొండుఁడా
బనిమీఱన్ ధరణీప్రదక్షిణ మొనర్పం బోవఁ బ్రార్థించినన్. ౫౭

క. ధర్మజుఁ డర్జునుఁ గనుగొని, నిర్మల మతిఁ బలికె నిట్టి నియమంబులు దు
ష్కరులకుఁ గాక సదయుల, ధర్మవిచారులకు నేల తత్త్వజ్ఞనిధీ. ౫౮

గీ. క్షో ప్రదక్షిణంబు సుప్రీతిఁ జేసిన, గోప్రదక్షిణంబగుం గదయ్య
యట్లు సేయుమనిన నతఁడు విన్నంబోయి పలికె మృదులమధుర భాషణముల. ౫౯

గీ. అన్న ధర్మరాజ మున్ను తీర్థాచర, ణంబు సేయుబుద్ధి నాకుఁ గలదు
కార్యకారణములు గడు నేకమయ్యె, నిత్తఱి నిలవకుఁ బోని దైవగతిని, ౬౦

క. కావున తీర్థాచరణము, గావించి రయంబ వత్తుఁ గ్రన్నన సెలవి
మ్మావలదని పలుకకయని, వేవేలవిధముల మ్రొక్కి వేఁడిన నతఁడున్. ౬౧

గీ. సమ్మదము నొందియపుడు విశారమందు, మొదలుగాఁగల విప్రోత్తములను బరిజ
నములఁ గొండఱి దోడి డిసము చిత్ర్రప, కారమునఁ బల్కి దీవించి కౌఁగిలించి. ౬౨

క. బ్రాహ్మణియానతి రయిసఁ గిన, నమ్మను జాధీశమణికి నభివాదనముల్
గ్రమ్మర నొనరిచి బంధు జ, నమ్ములచే నాజ్ఞ గొని మనంబలరారన్. ౬౩

క. కుంతికిని భీమసేనున, కెంతయు సద్భక్తి మ్రొక్కి యెలమిఁ గవలకున్
సంతసమొదవఁగఁ బలికి ని, జాంతఃపురి వెడలె బరిజనాన్వితుఁ డగుచున్ ౬౪

గీ. అవ్విధంబున ధర్మరాజానుమతిని, దగిన హితబంధు మైత్రి కోత్తములతోడఁ
గూడుకొని క్రీడిగడితంపు వేడుకలర, భూప్రదక్షిణ మొనరించు బుద్ధినరిగి. ౬౫

చ. సురుచిరలీలఁ గన్గొనియె శోభనదివ్యసరోజ మాలికా
పరిమళ లాభలోభ మదబంభరడింభరవానుషంగము
భక్తరదురితౌఘ భంగనతిభాస్వర గాఢతరంగ రంగదీ
శ్వరమకుటాగ్రిరంగశుభ సంగను గంగఁ దగంగఁ జెంగటన్. ౬౬

క. కనుగొని మాహాత్మ్యాద్భుతములఁ, మనమునఁ బెనఁగొనఁగ నికటమహిఁ జాగిలి వం
దనము లొనరించి మృదుకర, వనజంబులు మౌళిఁ జేర్చి వడి నుతియించెన్. ౬౭

క. అంగజహరమకుటాంతర, రంగా విమలాంతరంగ రంగత్తుంగా
భంగతరంగా వృతచ, క్రాంగా నతిసేతు నన్ను వరయుతుంగా. ౬౮

గీ. అవ్వ నిన్నుఁ దవ్వు జవ్వులఁ బొడఁగన్న, ముక్తి కల్గునటయమోఘభంగి
నీటమునుఁగు ఫలము నే నెఱుంగ నుసుమీ, దివ్యతరతరంగ దివిజగంగ. ౬౯

క. జ్వాలాభీలానలయుత, హాలాహలమారగించి హరుఁ డెటు నోర్చెన్
నీలలి తామృతశీకము, మౌళిపయిం జిలికి యతని మని చిలివగదా ౭౦

శా. నీతీరద్రుమకోటరాంతర చరన్నీడోద్భవ శ్రేణులున్
నీతోయాశ్రితమత్స్యకచ్ఛపములు న్మించున్ నిజేజేంద్ర సం
ఘాతారోకితఘంటికాఘణఘణత్కారాతి భీతాహిత
వ్రాతాంభోజముఖీ జనస్తుతమహా రాజన్యకం బెన్న నీ. ౭౧

శా. నీనీరంబులఁ దోఁగు మానవుఁడు నిర్నిద్రప్రభావంబునన్
నానాకల్మష కోటిమీటి దివిషన్నారీజనా సేవితుండై
యానందప్రదరత్నకేలితవిమానారూఢుఁడై స్వర్గభో
గానూనస్థితి నుల్లసిల్లుఁ గద గంగామంగళాంగీ మణీ ౭౨

క. అని కొనియాడుచు నన్నది, మునులకు గావించి దానములను బ్రతతిం
దనియించి తత్తటంబున, ఘనతరసుస్నానమున జపము గావించె నెపుడ్. ౬౩

గీ. సరగ నచటికి నలాంచి నాఁ బరగు నొక్క, యుచగ కన్యక నెమ్మది నరుగుదెంచి
నరుఁగనుంగొని తన్మనోహరవిలాస, విభ్రమములకుఁ గడుమనోవీథియందు. ౬౪

ఉ. అబ్బురమొంది చంద్రుఁడో జయంతుఁడో కంతుఁడో యవ్వసంతుఁడో
లిబ్బలి రావపాపడోఁ భళీయితఁడారయఁ గాకయున్న నీ
నిబ్బరపుంజగా సొగసు నెక్కడ నేర్చునె వీనిఁ బొమ్మనన్
గుబ్బలు గ్రుచ్చి హెచ్చరికఁ గ్రమ్ముల దాంగినదె భాగ్యమెన్నఁగన్. ౬౫

చ. తొగరు మెఱుంగువాతెఱయుఁ దోరపుఁ గ్రొవ్విరి దమ్మి కేలనన్
నగఁదగు కన్నుఁదోయి పులినంబునుఁ గేరు పిఱుంద నందముల్
సొగసులు గుల్కు పెన్నెరులు చొక్కపు ముద్దు మొగంబు గల్గునీ
జగముగనింగనుంగొనిన చానవిరాళిఁ గలంగకుండునే. ౬౬

ఉ. చక్కెర వింటి వంటునెకసక్కెములాడు గదయ్య వీని మే
చక్కదనంబు నెన్నడుము సోయగలంచు గదయ్య సింగముం
జెక్కుల పెక్కు తీరు పడఁజేయు గదయ్య మెఱుంగుటద్దమున్
న్మక్కువ వీనికౌఁగిటఁ బెనంగెడు భాగ్యము నాకుగల్గునే. ౬౭

గీ. వీని మోహితే నెలా నిచెక్కులముద్దు, గొని మిటారి గబ్బిగుబ్బగవను
రమ్ము గ్రుమ్మి నెమ్మి కమ్మవిల్తుని కేళి, నెనయకున్నవయసి గేలనాకు. ౬౮

క. అనిమిగుల మున్నరికె గా, తనినెత్తుక వేగబరచి తన కేళిగృహం
బున నునిచిన న్వ్యాజయుఁడు, గనువిచ్చి కడంది మీఱఁ గనియుల్లముననే. ౬౯

సీ. నవనవకిసలయోన్నతరసాలమువోయి మినుకుబంగరు మేడ మెరయు టేమి
యత్యుద్రమణి సైకతాగ్రభాగమువోయి చలువక్రొన్ననపాన్పు పలయుటేమి
నిస్తంద్రకల్లోల నికురంబములువోయి శేరాచరా మెట్లు గూరుటేమి
పరిఫుల్లజలజాత పరిమళంబులువోయి కస్తురితావి గ్రమ్ముటేమి
యారసేమున్న సురసరిత్తీరభూమి, నున్న యిది లేదొ కలగంటి నోమ రేమి
మాయయో రాకయిదియంచు మరలిచూచు, నవసరంబున నరిదియొయార మెనయ.

చ. తలుకు పసిండిబొమ్మయొ సుధాకరరేఖయొ మించు దీవయో
చిలుక పతాడితేజి పోరచేతిని గారపు నిల్వుటద్దమో

పెలగనరానిమానికమొ వెన్నెలతేటయొ నాఁటనప్పులే
గులుకు మిటారి నొక్క మదకుంజరగామినిఁ గాంచెఁ జెంగటన్. ౧౧

గీ. కాంచి దానిమనోహరాకారరేఖ, కద్భుతంబది యారయ నియ్యంగనాల,
లావమారుని సామ్రాజ్యలక్ష్మియనఁగ, బరఁగుచున్నది కన్నులపండువ బచు. ౧౨

ఉ. చూడవె చెప్పగావిదమె శోభనకాంతి యుతాంగులైన యీ
రేఁడుజగంబులందుఁ గలయింతులనిభాస్వలవారలెల్లని
చేడియమేలుబంతి కెనసేయనొకింతయుఁ బోలనేరుకారే
వేడుకయయ్యెబో మదికి వేమరు నీమదిరాక్షిఁ జూచినన్. ౧౩

ఉ. కన్నులచెన్నునెమ్మెయినిగారము చెక్కులపెక్కువోముగో
మన్నులికొనుజాను మొగమందము వేనలి బాగుగుల్కులే
జన్నులనీటుముత్తరుల సొరువాటంద పిఱుందుచందము
న్నన్నకడిందియై మదికి నత్యనుమోదము గూర్చెనియ్యెడన్. ౧౪

క. అనికొనియాడుచు జెంతం, గనుపట్టునొయారికలువగంటింగనియు
య్యానిమిష రాజతనూభవుఁ, డెనలేని మనోనురాగ మెనయఁగఁ బలికెన్. ౧౫

ఉ. ఎక్కడిదానవీవు హరిణేక్షణ యీజగమెద్దినీవు న
న్నిక్కడికేలతెచ్చితివి దేమిటియోజభృత్ప్రవత్తలై
దిక్కుల వెంబడింజను విదేశుల నిట్లొనరింప బాడియే
యక్కటవేలనై యురక యారడిజెంపట మేలెచెప్పుమా. ౧౬

గీ. అనిన నప్పొపరాఁ జవరాలురాచ, మిన్నదిన్నని నిమసోగ కన్నుఁదోయి
వేలఁ గన్గొని యోసుదతీ మనోజ, వినుము నాచందమంతయు విన్నవింతు. ౧౭

గీ. ఈజగంబురసాతలంబేనుఱూచి, యనుభుజంగమరాజ కన్యకగునీవి
లాసగరిమంబు గాంచి యుల్లాసమొందవ, నిన్ను వరియింపఁగోరి బిట్టెన్నదికల.

క. ఇటఁ దెచ్చినదానవిశేం, కటకటనాలోకనమునఁ గన్గొనినను నె
క్కటి వలరాచ దురంబున, బటుగతినలరించి ప్రోవు ప్రముదంబెసఁగన్. ౧౮

గీ. అనఁదుసుదు రాజముఖ్యకిట్టులనియెఁ గిడి, భూతలంబేదు ఫణిగేంద్ర భువనమేడ
తరుణులెచ్చటి మరియన్య పురుషులెచట, నహహ యీదుండగంబేల యుహింపవాలు.

క. మోహావేశంబున నెద, రూహింపగఁ బడనిగోడు టుటబ మొనికి
ట్లాహా మేక్నెంతటి, సాహసురాలవె భుజంగసాదసనయనా. ౨౦

గీ. కాముడఁడుగాక ప్రవతమూని భూమిదిరుగ, నేమమునఁబోవుచున్నట్టి కేమిపనికి
ప్రేమమునఁదెచ్చితివి మీర యేమనొక్క, సోమబింబోపమానాస్య చెప్పవనన. ౨౧

గీ. నయమున విధిజ్ఞాళిపట్టి నరసఖులకు, పరవధూమణి నెనయంగఁ బాడియగునె
చెలియారిత్త కోర్కెనీ కేలయనిన, భావముగలంగి యప్పార్థు పాఁపపాప. ౯౨
ఉ. కన్నుఁగవన్ శ్రుబిందువులు గ్రమ్మగ గద్గదకంఠుఁడై మొగం
బునఁగడువిన్న బాటొదవ ముప్పిరిగొన్వలవంతఁ బల్కెనో
జనవరచంద్రయోనయ విశారదయో జనరంజనైక శో
భనతరరూపయోషనకృపాయిటుఁ లాఁతిడంగఁ జెల్లునే. ౯౩
గీ. కన్నియనుగాని వేఱొండు గాదునీకు, జన్నెయిడియుంటి నాయొలజవ్వనంబు
ప్రాణరక్షణ మిగుల బుణ్యంబుగలదె, నీవెఱుంగవె సత్కృపానిధివధూటి. ౯౪
గీ. మాఁపవాక్షిర యిఁకఁ బెక్కుమాటలేల, ఘోరమారకిరాత దుర్వారవిశిఖ
శిఖిశిఖాయాత నలచేఁ గృశింపనీక, నీకవుంగిటఁ బొదవి మన్నించుమిపుడు. ౯౫
గీ. అనిమిషుఁడిలోఁగరంగి యమ్మనుజవిభుఁడు, దానికెంగేలువట్టి ప్రాంపానువునఁ
దార్చి స్మరశాస్త్రనియతి విస్తరిలమదన, కేలికా సౌఖ్యజలరాశి నోలలార్చె.
కం. అంతట నమ్మహీకాంతుఁడు, కాంతాలోకైకచూళి కారత్నమున
త్యంతముదంబునఁ గన్గొని, యింతింతన రానికూర్మి నిట్లనిపలికెన్. ౯౭
గీ. రమ్మ ఫణిరాజకుల కరిరాజయాన, యిచట నింక బాగొవఁడెన నచట త్రైథిన్
కావనీసురులాత్మ నేమని తలంతురి, పోయివచ్చెద నెలవిమ్ము పొలుపమీఱ. ౯౮
ఉ. నావుడు విన్నబాటొదవ నాగకులాంబుజ హాసినిపల్కెనో
భావజరూపయోపరమపావన యోరసికాగ్రగణ్యనీన్
బోవఁగ వద్దటంచు మదిఁబొంగెదు కూర్మినితోడ నాడినన్
దేవర చిత్తవృత్తి యొకతీరుగ నుండునొ యేమిసేయుదున్. ౯౯
కం. ఎన్నఁడు చూతునొ నిను నా, కన్నుల కరవెల్లదీరఁ గ్రమ్మరనిఁక నా
పన్నజనావన గుణసం, పన్నా ధీమత్ప్రసన్న ప్రభుజనమాన్యా. ౧౦౦
శా. నీచెల్వంబును నీవిలాసమును నీనిస్తంద్ర తేజంబెనీ
వాచాప్రౌఢిమనీకృపాగుణమునీ వైదుష్యసామగ్రియున్
నీచంచన్నయనాబ్జవీక్షణమునీ నిత్యప్రసన్నత్వమున్
నాచిత్తంబునఁ బాయజాలదుగదా నా కీలతాంతాయుధా. ౧౦౧
కం. నీకును నాకును నేస్తం, బీకరణింగూర్పనేల యొడఁబాయఁగనే
లాకట్టిడి దయ్యంబిక, వాకలు పెక్కేల విబుధ వర్ణితశీలా. ౧౦౨
ఉ. మల్లడిగొన్న ప్రేమనున మన్మథరాజ్యసుఖైక లీలలం,
బెల్లుగ నిన్ను గూడుకొని పెక్కుదినంబులు వేడ్కనుంటి నే

శాల్లెడలందు నిన్ను పన్కరియింపుము నుంచఁ దలంపు జేసి నీ
యల్లుని నందు జాలిదయ యుంచుము రాజముఖీమనోభవా. ౧౦౩

గీ. అనిపలికి కల్కి మేల్బంతి యతనివపుడె, మరల జాహ్నవి కడకుఁ జేర్చి జాడిఁబెనంచు
కూర్మి నక్కన్నెఁ బొదవి కన్గొనలఁ బొప్ప, కణములుఁ రాలంగఁ దనదులోకముకుఁ జే రె. ౧౦౩

గీ. అంతఁ దైర్ఘిక సహిత భూసురాదిజనులు, నృపతి రాక ను కడుసు తృప్తిఁ బొంపుమంచి
రప్పుడు విశారదుని జూచి యఃజూలనుంచు, పలికె నిట్లని యతిత్వరితనుభాష ణములఁ. గీ.

సీ. వింటె విశారద వింతయొకటి నేను బాహ్న పీఠము నందు పంధ్యవార్చి
జపమొనర్చుచు మున్న సమయంబునందు నులూచియన్నన్న కాలలనయునో
యొక్క తెవచ్చి నన్నక్కువ డనోత్సాహని చనితను కేలి గాఁ సోమ్మేయుఁను
నిలిపి తన్గవయు మంచెలమితో బహువిధంబులఁ ... ప్రకామంగ ...
మగువదీనతకంతయు మదిగరంగి, దానికోరికల్ ... గాన
సమ్మతిలఁ బల్కి క్రమ్మఱ నరగనిచితి, కరుగు దెంచితి నిప్పుడు యతిశేయియు ...

క. ఆచిల్వ చెల్వ చెల్వను, వాచస్పతిరైన భోగి వరునకు ... నైరకె
ప్రాచుర్యగతి నుతింప న, గోచరమగు నితరజనులకుం దరమగునే ...

చ. తలుకుపసిండిబొమ్మ నెరతావుల గొజ్జఁగిపూవు గోమ్మ క
న్నులవలుకాని తూపు జిగిసూర్యుఁసు కారుమెఱుంగు కోప్రు వ
న్నెలవడుచక్కెతేట వెలనిచ్చిన బల్కిరతనంపు మూటయే
లలనలు దానితోఁ దులతుదులా వితలాతల భూతలంబులన్. ౧౦౪.

ఉ. ఆమెను గప్పుకొప్పు పొగ సొపు పుచెండులఁ జెండుగొబ్బుల
ద్దాపసమించుమించు తెగసాగిజయించుమిటారి చూపు ...
పాపుమమించమ్మింబరము ... పిరుందు సపంద యూరదో
పూపనిగారవుజా వయసుపోటుల చోటుల నెన్ననున్న వే॥ ...

సీ. పెనుగప్పు నునుగొప్పు ననుగుప్పు విరితావు లరిపాలసుల నామెతలకుఁ దిలువ
మగమీలఁ దెగజాల నగువాలు జూపులు చలదుదచూపులై జనుల గాడు
బలుగుబ్బలుల గిబ్బవలిగుబ్బ చనుదోయి సోబగుచూపర మదిచూరఁగొనఁగ
వగవాల జగడాలు దగనేలుజిగిమోవి యువజనంబులకు నోరూరఁ జేయ
సారసాంగ మదఘన సారగంధ, సారనీహారనీర కాశ్మీరభూరి
సౌరభంబులు దిశలహెచ్చరిక బనఁగ, సురగనులబాల నాహూతిల సొరపు సరపు.

గీ. నేయు నేటికి వినుదాని సోయగంబు, దానిఁబుట్టించినట్టి విధాతకైనఁ
బొగడరాదన్యులకునెట్లు పొగడవచ్చు, జిత్తజునిపైడిబొమ్మయా చెలువకొమ్మ. ౧౧౦

గీ. అనిన నరుడట్లు సంతసంబందియతని, వెక్కు దెఱంగుల గీర్తించి తక్కిటిటి
యనుచరబలంబుతోఁగూడి యచటఁ దరలి, చనియె నెమ్మది నీహారశైలమునకు. ౧౧౧
సీ. పటు బలోద్ధత ఘోర పంచాస్య శౌర్య మాణ దారణాడంబర మాస్త్రకంబు
తతగుహాంతర నిరంతర చరద్భయదోగ్ర శార్దూలనికరంబ సంకులంబు
నిబిడపాటీరద్రుమ నిష్కుహాంతరలగ్న ఫణిఫణామణిఘృణి భ్రాజితంబు
ఘనరుచిర నవాభ్ర గర్జాభిరామిత ప్రమదనృత్యన్మత్త బర్హిణంబు
సరస సంగీత విద్యాపరిసంగరంగ, మాణగంధర్వ యక్షకిన్నరవర
సుందరీవ్యాప్త పరిష్కృత కందరంబు, పుణ్యగణ్యమునీశ్వరాశ్రమకంబు. ౧౧౨
గీ. ఉన్నతంబెక్కి యచటి విద్యాములెల్ల, గనుఁగొనుచుఁ గొంతతడవుప్పుటను మొనఁగ
దరియంతఁ దదంతికాగస్త్యవటము, హిరుహము గాంచి చనెశృంగమునకు
గీ. అప్పుడు హిరణ్యబిందు తీర్థావగాహ, సంబు గావించి విహిత స్నానము లొనర్చి
చనియెఁ బరిజన నైకోక సహితుఁడగుచుఁ, బుణ్యకరమైన నైమిశారణ్యమునకు. ౧౧౪
క. ఆ యూర్ధ్వ భక్తి నచ్చట, నారాయణుఁ బూజ చేసి హరిభక్త్యర్థా
సారాస్పృతిమానుండై, యారాజ కొమరుండు చనెఁ బ్రయాగంబునకున్. ౧౧౫
క. సంగాతులు దానును మది, బొంగుచుఁ దీర్థంబులాని పొదవి త్రివేణీ
సంగమున మునింగ్ నితఁడవ, మంగళనాయకుఁ బ్రియాగ మాధవుఁగొలిచెన్. ౧౧౬
క. నాటకనైర్థికజన పరి, వాతంబులఁగూడి పెక్కు వారంబులు త
ద్వాటిజ విహారము కలిపియ, వాదజనటతరలిచనియె వారాణసికిన్. ౧౧౭
సీ. మణికర్ణికాఘట్ట మజ్జనంబొనరించి గంగానదీస్నాన కలనఁ దనరి
లోలార్కముఖులైన హేతులఁ దర్శించి కాలభైరవునుపాకాళ్ఁగొలిచి
యాదికేశవుల నత్యాదరమునను వెంచి బిందుమాధవదేవుఁ బ్రేమఁగాంచి
శ్రీవిశాలాక్షి నక్షీణ భక్తి భజించి విశ్వేశ్వరస్వామి వినుతిచేసి
భూనుతములైన పుణ్యనదీనదముల, స్నానములు దానములు హితసరణిఁ జేసి
కోటిలింగస్థలములు గన్గొనికడంక, డుంఠివిఘ్నేశుఁ బ్రియమునారాధ్యుఁబొగడి.
క. రమమాన నచ్చో వెలువడి, గయకుం జని పితరులకుఁ దగం బరలోక
క్రియలాచరించి గోధన, హయగజదానముల భూసురావలిఁ దనిపెన్. ౧౧౯
క. కుతుకమున నందు వెలువడి, కతిపయదినములకుఁ జేరి కనుఁగొనియె మహా
స్మరవితతశృంగభాగా, న్వితతులసీకాననంబు నీలనగంబున్. ౧౨౦
క. అంతట నింద్రద్యుమ్నస, రోంతరమునఁ దీర్థమాడి యలరిగి సుభద్రా
కాంతుకగజననుతగుణ, వంతుజగన్నాథుసాధుసత్పుఁగాంచెన్. ౧౨౧

క. కాంచి ప్రణమిల్లి తులసీ, కాంచనపుష్పములపూజ కడుభక్తినిగా
వించి ప్రసాదములు నమ, ప్పించి నుతింపంగఁ దొడంగె మృదుమధురోక్తిన్.

క. పరికింపఁబతితపావన, గిరుడ మెప్పుడునీకుఁ జెల్లు పృథివీస్థలినీ
సరియగు వేలుపు లేరే, నిరుపమకరుణానివేశ నీలాద్రీశా. ౧౧౨

సీ. కమనీయ్యాతపనీయ్య కౌశేయకమువాని దళితారవింద నేత్రములవాని
సంపూర్ణపూర్ణిమా చంద్రాననమువానిఁ గరతలశంఖచక్రములవాని
బలసుభద్రాసతీ పరివృతుండగువాని నీలమేఘశ్యామగాత్రువాని
నిరుపమశృంగార నీరధియగువాని పతితపావనుఁడనఁ బరఁగువాని
నఖిలలోకైక నాయకుఁడైయినవాని, నిన్నుఁ బొడగంటి శుభములు నెరయఁగంటి
నీలనగవాస విబుధవర్ణితవిలాస, శ్రీజగన్నాథ విజయ లక్ష్మీసనాథ. ౧౧౩

ఉ. వాసవముఖ్యదిక్పతులవశ్యముగొల్చు భవత్పదాబ్జముల్
భాసురలీలఁ గంటి సులభంబగు మేల్గయికొంటి విచ్చఁబో
చేసిన పాపసంఘములు చెప్పెడిదేమిఁక నాయదృష్టమో
దాసమనోరథార్థ ఫలదాయక నీలనగాధినాయకా. ౧౧౪

గీ. శిఖరదర్శనంబు చేసినమాత్రాన, తొలఁగుచుండునఖిల దుష్కృతములం
నిన్నుఁ జూచుపుణ్య మెన్న నేరితరంబు, నయవిలాసనీలనగనివాస. ౧౧౫

గీ. అని జగన్నాథుఁగీర్తించి యచ్చటఁదరలి, మోదమిగురోత్త శ్రీకూర్మమునకునేగి
నతజనశరణ్యుఁడగుకూర్మనాథుఁగొలచి, యచటు వెడలి త్రోవఁజనుచుండె నన్నుటండు

క. అనిశౌనకాదిమునులకు ననఘాత్ముండైన రోమహర్షణి యుత్తించిగం
చిన నాలకించి వారాయన నవ్వాలికథయుఁ, దెలుపుమని వేఁడుచుయుక్. ౧౧౬

చ. సరసిజపత్రనేత్రముని సన్నుతి పాత్రచరిత్రకల్మషో
త్కరలతికాలవిత్రనిజదాస జనావన సూత్రదుగ్ధసా
గరతనయాకళత్ర మిహికాకరశేఖరమిత్రపృతిసం
హా రమణీజాలనీలజలదాంచితగాత్ర విచిత్రవైభవా. ౧౧౭

క, పారావారాగారా, సూరిజనాధార మారసుషమాకారా
ఘోరాఘాభ్రసమీరా, సారదయాపూరనీల శైలవిహారా ౧౧౮

మాలినీ. అతులితగుణధామా హారిశృంగారసీమా
శతధృతినుత నామా, సర్వలోకాభిరామా
క్రతుభుగవనకామా ప్రాంచదాకార కామా
దితినుతకులభీమా దేవతాసార్వభౌమా. ౧౧౯

గద్య. ఇది శ్రీమజ్జగన్నాయక దేవదివ్య కృపావీక్షణ సంలబ్ధపార కవితావిచిత్ర
కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర సకలవిద్వజ్జన
విధేయ జగన్నాథనామధేయ ప్రణీతంబయిన సుభద్రాపరిణ
యంబను శృంగారప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.



శ్రీ

సుభద్రాపరిణయము.

తృతీయాశ్వాసము.



క. శ్రీరుచిరగుణనివేశా, దూరితఘనపాశ ఘోరదురితవినాశా
భూరితరనిజనివేశా, నీరజహితప్రకాశ నీలాద్రీశా.

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలముని కు, లేంద్రులకు రోమహర్షణి యిట్టులనియె
నట్లు తెరవునఁ జనిచని యర్జునుండు, గాంచె ముందర నతితరోత్కంఠుఁడగుచు. ౨

క. సింహాకారోజ్జ్వలము నృ, సింహాశ్రితతలము కలిత సింధురపటలీ
సింహాయితజంతుమహా, సింహావృత బిలమునైన సింహాచలమున్. ౩

వ. మఱియు నమ్మహీధరంబు కైలాసమహీధరంబునుంబోలె నీలకంఠావాసంబై మేరుశైలం
బునుంబోలె నమేయశైత్రిక ధామంబై వైకుంఠపురంబునుంబోలె హరినిత్యనివాసంబై
బ్రహ్మలోకంబునుంబోలె పరమహంససమావృతంబై యలకాపురమునుంబోలె నగ
ణ్యపుణ్యజనశరణ్యంబై రసాతలంబునుంబోలె ననంత నాగేంద్రాక్రాంతంబై, హ

ఘోణినిధానంబునుంబోలె నక్రాంతబాహుబాహుశ్రేయంబై త్రివిష్టపంబునుంబోలె ననవరత రంభావిజృంభమాణంబై మహారాజన్యులాజ్యంబునుంబోలె నపరిమిత కటకవిశేష టంబై సుకవికావ్యంబునంబోలె ననేక పత్త్రకోకిల వ్యాసులంబై నైమిశారణ్యంబు నుంబోలె శుకముఖ ద్విజకులాలంకృతంబై యొప్పు నప్పట్టణ వతంసంబుం గనుంగొ ని పరమానందకందళిత హృదయారవిందుండై తదీయాధిక్యకాసోపాన బాంసర్వ యందు బహు సహస్రాదంభశుంభజృంభన్మణిస్తంభ సంభావితంబును దివ్య త్కాంచన పాంచాలికాసంచయ సముంచితంబును నభ్రంకషోత్తుంగ శిఖరావళిని శాతకుంభకుంభ గుంభితంబును మనోహరి హీరసోపాన వితర్దికా విటంకములైను విభ్రాజమానంబును గవాక్షవాటికా ద్వారబంధబంధురంబును నవరత్నఖ చితోత్తాలసాల గోపురప్రాసాద మంటప ప్రదీపితంబును బరతత్త్వవిద్యాధురీణ ప రమభాగవతోత్తమ నిపఠిత వేదనాదమేదురంబును సురూపలావణ్యాగణ్య పణ్యాంగ నానృత్తగీతవాద్యధ్వానమానితంబును హనుమద్గరుడ శేషవిష్వక్సేన జయవిజయ ద్వా రశసూరిజనాధిష్ఠితంబును కౌశిక కాలాగరు కర్పూర సాంబ్రాణిక ధూపవాస నావాసితంబును సద్యోఘృతకృత ప్రదీపదీపితంబును బహుళాపూపసూప పరమాన్న ఫల దధి మధుర దక్షారాఘృతోపేత మహానైవేద్యహృద్యంబును నై రెండవ వైకుం ఠధామంబునుబోలి విరాజిల్లు శ్రీవరాహ నృసింహదేవ దేవాలయంబు పొడగని నమస్కరించి యంతట గంగధారాది చతుర్వింశతి ధారానీరంబులఁ గృతావగా హుండై తులాపురుషాది మహాదానంబులొనరించి గర్భాగారంబు ప్రవేశించి.

సీ. మీదివీతలగస్తు పాదద్వయమువాని విమలసంస్తుభకర్ణమూలవాని
నవిరళ త్రివళి సమన్వితుండగువాని కమనీయ్యాఖవళ విగ్రహమువాని
విస్ఫుటపటుసటా విలసితుండగువాని దంష్ట్రికరాళ వక్త్రంబువాని
మృదులాంసభాగ విస్పష్టవాలమువాని నంచిత నేత్రత్రయంబువాని
లాలితోత్తాలభుజయుగళంబువాని, సింహశైలేంద్రనిలయుఁడై చెలఁగువాని
శ్రీసమేతు వరాహనృసింహదేవ, గాంచె నృపమౌళికన్నులకరవుదీఱ.

వ. అట్లు గన్గొని సాష్టాంగమాచరించి, మాలతీతుల సీహాను మయనుమయ
బూజగావించి గంధతాంబూలధూప, దీప నైవేద్యములొసంగి ప్రతిసుతించె.

క. పూరుషహర్యక్షసుధీ వారావనదక్షదివిజ వల్లభపక్షా
ఘోరారిదనుజశిక్షా, పారక్యహావీక్ష సింహ శైలాధ్యక్షా.

క. నిను సేవించిననరులకు, మునుకొని ఘనభోగభాగ్యములు చేకూ

సనకాదిసకలసన్నుత, జనరక్షణ రంహసింహ శైలనృసింహా.

మ. హరినీవేగతి నాకటంచుమును ప్రహ్లాదుండు ప్రార్థించినన్
గరుడారూఢుఁడవై సముగ్రకృపవేగన్ వచ్చియబ్బాలకుం
బరిరక్షించిన మేటివంచుఁగనునన్ బ్రార్థింతు నన్ బ్రోవుమీ
యరిమత్త ద్విపసింహవీరనరసింహా సింహశైలాధిపా.

గీ. అనుచువినుతిచేసి యచ్చోట నొకరాత్రి, సకలతైర్థికాప్త జనులఁగూడి
పురవరుండువిహిత గోష్ఠిమార్గమువట్టి యరిగి కతిపయప్రయాణములకు. ౧

మ. కనకభ్రంకషదేవతాభవన రంగస్థానన్నత్యక్రియా
ఘనసంరంభ విజృంభమాణ దివిషత్కాంతా నిభాకార భూ
భ్రమితాగణ్య విలాసగణ్యగణికా పంచాస్త్ర కేళీకళా
త్యనుమోదాంచిత హృత్సరోరుహుని దాక్షారామ భీమేశునిన్. ౧

ఉ. కనిసాష్టాంగనమస్కృతు, లొనరిచి పూజించిమిగుల నుపహారంబుల్
దనివిసనవొసఁగియద్దే, వునిసత్కృపవడసి పొందవుండటుకదలెన్. ౧

గీ. కదలియంతమాత్ర గమనాపహారిణి, యనుసమస్తకల్మషౌఘభుజగ
ఖగవరంబునైన గౌతమికేతెంచి స్నానదానవిధులు తమినొనర్చి. ౧

గీ. అమ్మహానదిదాటి వైశమ్యుతరలి, కృష్ణవేణ్యాదిశుభతరంగిణులయందు
మునిఁగి మునిగియమానందమై జనవిభుండు, చనియెఁ గన్గొనఁ గోర్కెలు శ్రీశైలమున

క. చనితల్లికార్జునస్వామి, ఘనిఁ బొడఁగనివిమలభక్తి మీఱంగఁబూజల్
బొనరించియమ్మహాదే, వునిమధురవచోని రూఢిఁబొగడఁదొడంగెన్. ౧౫

క. పరిమదమునన న్ప్రోవుము, భ్రమరాంబావదనకమల భవ్యపతంగా
శమదఘనమదవిభంగా, యమలకృపాపాంగ మల్లికార్జునలింగా. ౧౬

సీ. ఓంకారరూపిణే పంకజాతభవాది నిర్జరార్చితపాద నీరజాయ
గజచర్మచేలినే త్రిజగజ్జనావనదక్ష కారుణ్య నిరీక్షణాయ
[illegible] జ్వాయి నైపుణహాటతమణి నద్భక్త మనయ్య తరసిలకంధరాయ
[illegible] సగర్వపూర్వామర పూర్వగాపహ భూరిభుజబలాయ

వ. మరియున శమనాయశర్వాయ శాశ్వతాయ, శరధితూణాయ శంభవే శశిధరాయ
బనుంబోజనాయ పరిచితశతమఖాయ, శైలభవనాయతేన మశ్శంకరాయ. ౧౭

బ్రహ్మలోకంబునుంచరించియచటవడలి, పరిహృతమహాంహుశ్రీయహోబలనృసింహుఁ
గ్యాపుణ్యజనశరణ్యాం బై [illegible]వడసి, నరగవంతలు వేంకటాచలముచేరె. ౧౮

సీ. వివిధరత్నస్తంభ విభ్రాజమానంబు మరకతమణికృత మంటపంబు
హీరశిలాబద్ధ భూరిసోపానంబు గోమేధికావృత కుట్టిమంబు
తతచంద్రకాంత వితర్దికా కారుచిరంబు గురుతపద్మాంబుజరాగగోపురంబు
పటుశాతకుంభకుంభస్ఫురచ్ఛిఖరంబు నీలజాలకజాల లాలితంబు
దివ్యమాణిక్యదీప్తి వేదీప్యమాన విస్తృతచామీకరోజ్జ్వల ద్వారబంధ
వరణవప్రవరేణ్య [illegible], మండితము వేంకటాద్రీశుమందిరంబు. ౧౯

వ. అందు.

సీ. మహనీయనవరత్నమయకిరీటము వాని కస్తూరికాతిలకంబు వాని
మకరకుండలదీప్తి మహితశ్రోత్రముల వాని దరహాసభాసివక్త్రంబు వాని
కౌస్తుభమణివిభాసితవక్షము వాని కరతలశంఖచక్రముల వాని
శతపత్రపత్ర భాస్వన్నేత్రముల వాని భవ్యచామీకరాంబరము వాని
శ్రీవత్సల మేలుమంగ ప్రసిద్ధనామ, కామజననీసమేతుడై హేమరత్న
సింహపీఠాగ్రమున విరాజిల్లువాని, వేంకటేశ్వరులోకైక విభుని గాంచె. ౨౦

గీ. కాంచిపూజోపహారా, దికముల దేవ దేవునలరించి యంతనత్యాదరలి
కాళహస్తికి నేగియచ్చట [illegible] లకంఠు, భక్తలోకాభిమతఫలప్రదుని గొలిచి. ౨౧

క. అచట వెలువడి వడి నెమ్మియు లరగాంచి, కరిగి కరిగిరి నిలయుని వరదరాజు
న్నమజవక్రముఖలదు నేకామనాథు, గురుతరానందుడై కొల్చి యరిగి యువ. ౨౨

శా. ఆమోదంబున గాంచె సజ్జనవిభుండ ప్రభావ్యభాగ్దేవతా
ధామాగ్రస్థిత హేమకుంభవిల సద్ధ్వజ దివ్యాంబుజ
వ్యామోహాగతమంజుగానరత శేఖాక్షిశలీలామహా
రామష్మాస్రుహ సంచరత్సమద సారంగంబు శ్రీరంగముల్. ౨౩

చ. కనియనవద్యభక్తిమది ప్రాలగబూజ మొనరించి గేతికే
వనరుహమల్లికాది కనకప్రసవంబుల ధూపదీప
చందనఫలశర్కరారాసుల కవత్కనకా భరణాంబరాద్యుపా
యనముల సంతతాశ్రితజనాభయదాయకురంగనాయకున్, ౨౪

గీ. అట్లు పూజించి గొబ్బున నచట వెడలి, కుంభఘోణంబున కరుదెంచి [illegible],
లరుదు వసియించి మరిచంపకాటవీప్ర, దేశమీక్షించి మెల్లన తెరవు నెట్టె. ౨౫

సీ. చనిచని వక్షిణ జలరాశివీచికా నిర్ఝరశీకర నికరతుంది
తుందానిలస్పంద సూనాతిశీతల బంధురసైకత భాగవితత

సతతయాతాయాత సమధికపధికనికాయోరు కాయమావాయుమాన
విలసదేలాలతా వేల్లితక్రముకాది మహీజశాఖాంతర కుహరవిహార
మాణవివిధగరుడ్ధధ మధురమధుర, కలకలోజ్జ్వల వేలాభిగతమనోజ్ఞ
మార్గమున నాప్తతైర్థిక వర్గసహితుం, డగుచు రామేశ్వరంబున కరిగియందు.

గీ. సేతుదర్శనమొనరించి కౌతుకమున, నెరిధనుష్కోటిలోన మునింగివిహిత
దానములభూసురావళికనియఁజేసి, రామలింగంబుఁ గొలిచియారాజసుతుఁడు.

వ. అచ్చటంగదలి పదమూఁడవ నెలఁ బాండ్యదేశాధీశ్వరుండగు మలయధ్వజుండేలు మ
ణిపురంబుచేరి తత్పురోపకంఠ సముద్యదుద్యానవాటి కాంతరంబున సుఖోపవిష్టుం
డై వినోదిమసమయంబున. 32

చ. పొలిచెవసంతకాలము ప్రఫుల్లమనోహర మల్లికావని
ర్మలమకరందపానరతమత్తమధువ్రతమంజుగాన సం
చరితవియోగినీపధిక జాలము హృద్యభయదప్రచండకో
కిలశుకశారికారవనికృత్త సమస్త దిగంతరాళముల్. 33

చ. అవని వనీవధూటి తమి సాదెసనీలప్రబంతిచాలునా
నవిరళలీలనప్పుడు వనాంగణవీధిఁజరించెసంచుగాఁ
బ్రవిమలమాధురీమహిత బాలరసాల రసాలమంజరీ
నవనవమాకరంద రసనందితమత్త మిళింద బృందముల్. 34

క. నవకుసుమ లసితకింశుక, నివహంబులుచూడనొప్పె నెఱినప్పుడుమా
ధవుఁడు వనలక్ష్మికొఱపుగ, నవరించిన పద్మరాగ సౌధములనఁగన్. 35

గీ. తఱియనెఱు మావటీఁడు మాధవవిభుండు, స్వారిసేంచేయుచో నిద్దచంచదరుణ
రాంకవాంకిత మదసింధురములనంగ, రమణఁబూచిన శాల్మలి ద్రుమములలరె. 36

సీ. పరిఫుల్లమల్లికా ప్రసవమరంద పానాలోలరోలంబ జాలకంబు
కలితామ్రపల్లవ గ్రాసావలేపాతిరేకకూజన్మత్తకోకిలంబు
మధురఫలాహార మాంసలవాచాల సముదశారికీర సంవృతంబు
బహుళకోశమధురసపరిపానలంపట సరఘాకులారావ సంకులంబు
సారఘనసారధూళికా సాంద్రతరప, రాగసమ్మేళనానిశభ్రాంతియుదలిప
గంధగంధిల మంథరగంధవహమి, భాసురంబొప్పె మధుమాసవాసరంబు. 37

గీ. అలరువిల్కాఁడుపాంథులఁగెలువఁ, బూనిస్వారివెంచేయఁగలఁడని సమయభటుఁడు
రమణఁగట్టిన మణితోరణములనంగ, మ్రామలందెల్లఁగుచజొంపములమరె.

క. వనలక్ష్మిమాధవునకు, ఘనతరవిభవమునఁబెండ్లి గావించుటవో

మనియుద్ధకనకవేదిక, లనఁగాఁ గోటానుకుప్పలలరెక్కవములన్. ౩౫

సీ. మాధవీసుమబృంద మకరందరసఝరీ హేలామదోద్వృత్తి సోలిసోలి
బాలానిలాలోల చేలాలతాజాల డోలావిహారాప్తిఁ దేలితేలి
సారసౌరభ మిళత్ఫుల్ల మల్లికావల్లికా తతులపై వ్రాలివ్రాలి
లీలావలన్మహోత్తాల బాలరసాలసాల మంజరులపై వ్రేలివ్రేలి
బాళిదైవారఁ జెంగల్వ కేళకుళుల, మేలిమింజుల్కు రజముఁ గ్రోలిక్రోలి
హాళిఁ గేళీమహారామ పాళులందు, నోలిఁ గ్రీడించె సరసమత్తాళులపుడు. ౩౬

సీ. మంజులగుంజాలి కుంజసంజ వనాంతముల వింత దాఁగుడు మూతలాడి
మహనీయమంజరీ మహితమాకందశాఖలఁ గోతికొమ్మన గంతులాడి
యుల్లతత్సంపుల్ల వల్లికామల్లికా జాలకాగ్రముల నుయ్యాలలూఁగి
వికచచంపక భూజవీథికాంతరములఁ బరిగొని సరిఁబారు పట్టులాడి
మేలిపన్నీటివాకల నోలలాడి, కస్తురిపుటింపుఁ బూదిపైఁ బొర్లులాడి
లీలఁ గ్రీడించె సరసవనాళులందు, మందగంధసమీరడింభకము వెలసి. ౩౭

ఉ. ఎక్కడఁ జూచినం బికము లెక్కడఁ జూచిన కీరశారికల్
టెక్కరిగండుతుమ్మెదలు డాగిహళాహళి సేయఁజొచ్చె నా
చక్కెరవింటిజోదు విరసంబునఁ బాంధులఁ బట్టిముట్టెన
ట్టిక్కల మూకలం బరపి దిగ్గన ముట్టడి వెట్టెనో యనన్. ౩౮

క. అట్టియెడఁ జెలిమికత్తియ, లట్టియతై కొలువమశి పురాధిపు ముద్దుం
బట్టిసుమాపగుణంబుల, నట్టగుచిత్రాంగదాంగనా నానుణికడఁకన్. ౩౯

సీ. నిలుకడగాంచి దిక్కులఁ దళుక్కున వెన్నెవిప్పించు క్రొవ్విచ్చుదీవయనఁగ
చెఱకువిల్కాఁడొంటి వెతికి పాంథులమీఁద ఝళిపించు మోహనాస్త్రంబనంగ
రతిసతీమణి కేల నతికుతూహలలీలఁ బూనిన రతనంపు బొమ్మయనఁగ
నింగినొంగి వన్నియమీఱఁ బుడమిపై మెలఁగు వెన్నెలకొని కళయనంగ
నలువ చెలువంపుఁ దొట్టిమునుండి వెలుడిరొరపు, కడురంభోన లేపు రాయంచ మోదమయనఁగ
నరిది సింగారమేపార హళినపుడు, వచ్చెఁ జెచ్చెరనుద్యానవాటియనను. ౪౦

క. వచ్చియనంగులు దానును, విచ్చలవిడిఁ గ్రొంజిగుళ్లు విరులుం పండ్లుం
గొచ్చుకొని తవిలిఁ గోయం, జొచ్చె సిస్వరసైన్యభుక్తి చూరఁగొనుట్రేఁచున్. ౪౧

సీ. మధుమక్షికలఁ దోలి మధుపసంఘములఁ గ్రోలి తలియలు విసము కోయిలలఁ గసరి
ఫలములు రాల్చి రాచిలుక పోఁజూచ దల్చి యలదలల గుంచి తేఁటులఁ గలంచి
నీటులువ్రాని పన్నీటువాకఁ సాని సొదగొ, తారిప్రాఁచ బొవలసారి

దాఁకపందిరులెక్కి తనియబండులు మెక్కి బడిబడిఁ గ్రిమ్మి పుష్పాదులుచిమ్మి
పాళ్లఁ జెలరేగి తేఁనె యుయ్యాలలూఁగి, కోటువలుగూడి నన చెంగ్గ్ర శ్రేటులాడి
కప్పురము రేఁచి ఘనసార కదళులూఁచి, చెలులు పుష్పాపచయకేళి సల్పిరప్పుడు.

గీ. కలికియొక్కతె కేతకీగర్భదళము, గోయుటకుఁ గొమ్మ వచ్చుచోఁ గసుమురేణు
వెకలికన్నులఁగప్పినఁ బిమ్మటఁగాని, పువ్వమిఁజిదికిలఁబడి కట్టుబొబ్బరించె. ౪౪

ఉ. బాలమృగాక్షి యోర్తు నవపల్లవసల్లలి తామ్రశాఖపై
కేలటు సాఁచి కెంజివురు గిల్లఁ బచ్చటఁ బాగియున్న మ
త్తాంసకోకిలంబు చిగురాకని ముక్కున నొక్కి నొక్కనం
దాలిమిఁ దూలియుల్కిపడె దానిఁగనుంగొని నవ్వరంగనల్. ౪౫

ఉ. సంపెఁగకొమ్మ వంచి యొకచంద్రనిభానన పూలుగోయఁగాఁ
జంపకగంధి యోతిఁగని సయ్యసదానినదల్చి పాంథులం
బెంపరఁజేయు తుమ్మెదల పించెమడంచు సుమంబులేటికిం
ద్రుంపఁగఁబోయితంచడయఁ ద్రోచ్చెఁగరాబ్జము పట్టిలాగుచున్. ౪౬

గీ. మొగలివిరిమీఁద మూఁగిన మొకరితెంట్లు, నొక్కచెలి రేపుటయునవి యొక్కపొలఁతి
మోముపైఁ దమ్మి యని వెసము సిరిదాని, నానగని గంధఫలియంచుఁ బాసెయూరికి,

సీ. నిట్టూర్పుచే నొక్క నెలఁత కౌవాయిలి జేసంటియొకమంద యానమాని
గోఁగిలఁ జేఁజేత యొక్కలతాంగి గోరంటమాటాడి యొకహరిమధ్య గోగు
నోముచేరిచియొక్క వామాక్షి సంపెంగఁ బుక్కిటిసురనొక బాలఁతి పొగడఁ
దపుకుఁజూపులనొక్క చెలితిలకపుష్ప్రి జిన్నినవ్వులనొక్క కన్నెపొన్న
ప్రేమతోఁ బాడి యొకచేడె పేంకణంబు, దాచియొకలేమ కంకేళితరువరంబు
నలరుత్తెంచి సరస విహారలీల, వలరుచుండిరి సంతసంబతిశయిల్ల. ౪౭

గీ. అట్లు వనకేళి గావించి యబలలెల్ల
బూలుదలిరులు ఫలములు చాల సంగ్ర
హించుకొని ఘర్మ వారివారించుకొఱకు
నంతజలకేళి యొనరింప నదనుదలఁచి. ౪౮

ఉ. ఆరమణీలలామములు దంచితలీలలఁ గాంచి కొక్కకా
సారము సారసౌరభవిశంకట సారసపుండరీక క
హ్లారమరంద పానపరిలంపట మాద్యదళీంద్రసాంద్ర ఘుం
కారముకోకహంస బకకచ్ఛపమీన ఝులీపళీతమున్ ౪౯

గీ. అట్లుగనితత్తటంబున నందు మేలి, తొడవులును బుట్టములు వెట్టి జడలుగట్టి
పావడలుగట్టి శృంగముల్ వట్టివారి, కేళిపై వాళి వుట్టి కేకిసలుగొట్టి. ౫౦

క. పట్టుగలచంద్రకాంతపు చట్టులచేఁగట్టినట్టి సవరదనపుబల్
మెట్టుల వెంబడిడిగి చని, బిట్టురికిరి నీట గుభగుభుల్ గుభుల్లనఁగన్. ౫౧

వ. అట్లురికి. ౫౨

సీ. జగనిగ్గలిగురాల్తు నగుమొగంబులతోడ నిద్దంపుఁ దుసోఁగ సెరులతోడఁ
గులుకుసిబ్బెపుఁగబ్బి గుబ్బచన్నులతోడఁ దళతళలీను నేత్రములతోడఁ
బసనిమవాటంపు బాహువల్లులతోడ బంధురోన్నత నితంబములతోడఁ
గమనీయమృదుతర కరిపదంబులతోడ జూపమించు వెహముత్తెములతోడఁ
బొలుచు నూతోడ నెల్లెడఁ జోల్లుసరసి, సరసి హావప్రదంధాంగ ఝషజాల
పులినహల్లకపీచికా కలితయగుచు, నెంతవారలిన నని క్రీడింతుల పుడు. ౫౩

ఉ. వేడుకతోడ బాహువను పీడుచుఁ గూడుచు నీటఁ జొంకొ
రాడుచు నోలయోలయని యీఁదట నీఁదుచు మునుంచి మున్చుచున్.
వేడబమొప్ప నీఅఘన వేణులు గ్రీడలొనర్చిరెంతయున్
గోడమెఱుంగు గబ్బివలి గుత్తపుగుబ్బల బంటిలోతునన్. ౫౪

చ. మెలఁతుకయోర్తు తామ్మిపిరి మీఁదిమదాళులఁ బాపవయ్యెడన్
జెలియ మొగంబు పద్మమని చేరిన నవ్వలి చేతితామరం
బలమరుదోలుచున్న నటభాసి కుచంబులు తమ్మిమొగ్గలం
చలమిని బ్రాలిమూలి పరువెత్తెవడిన్ మయి తావిపవిష్టనన్. ౫౫

సీ. తనబోఁటియనుచుఁ దత్తటవిహారరథాంగి మొకతామ్రగుబ్బచన్నొడసి పాషి వెఁ
దనపులస్వామి లందఱువచ్చిరోయని భ్రమరియొకర్తె వేణి భ్రమరివాల
వింతమూంగ్లిపియలించుఁ జెంతఁద్రిమ్మగునంచ యొకలతాతన్వి బాహువులఁగరఁ
గొప్తిత్తవిందులు విరిగూడి యాడుదమం మాఁగచ్ఛపంబొకతె మోఁగాళ్ళఁ బెనఁగ
నమితలావణ్యతారుణ్య పారిభూరి, సుందరాకార రేఖాభిశోభితాతి
దివ్యశృంగారలీలలఁ దేజరిల్లు, నృపతికన్యలు జలకేళి సెరపునపుడు. ౫౬

ఉ. బోటియొకర్తునీటిపయిఁ బొరగిలంబడి యీఁదియీఁది పై
పాటవమొందియుండు నెడఁ బల్లవపాణి యొకర్తు వెల్కనో
పాటలగంధి నీకుచవిభాస్వర కుంభయుగంబు గల్గఁగా
నీటికి నీటిక్రిందఁ బెరవనీఁతమిక్కిలి లొంతుగల్గునే. ౫౭

ఉ. జనానీకమణి పద్మనాళమున నీలాప్పారఁబూరించి వే
ణ్వాకవిందాధర మీఁదఁనూఁదనది యో పూకాపికోష్టంచుఁ బూ
నికతో సీలమునింగి యూఁది చనియన్నిరేజ పత్రాక్షి వా
లిక కన్నులగప మూసిమూంచివిడ చెక్ లీలావతుల్ నవ్వఁగన్. ౧౨

సీ. తమయానవిస్ఫూర్తి జాదాల్చునోయువిమయించుఁ గలహంసగతులఁ బోలఁగదిమిగదిమి
తమముంగురులసోఁకి దనజనోయునియంచుఁ దిమ్మెదగమిఁ బోలఁ దోలి త్రోలి
తమకుచంబులసోఁకెు వచ్చునోయువిమయించుఁ బరలిఁజక్కవలబోఁ బరమిత్రదమి
తమ మొగంబులఁబోలఁ దలఁచునోయువిమయించు మంచిత్రానురవిరుల్ పుష్పించి పుష్పించి
నిజవయోధరసంభి పసిఁగలాశ్వస్మ, పారసారంగ మదఘన సారగంధ
సార కాశ్మీరఘనసార సౌరభాప్తి, వితతకాసారముఁ దేలి రతివలెవుఁడు. ౧౩

మ. దేవుల్ శ్రీయూఁదిరాగాలతి త్రిస్పుగముల్ రాజన్యహారోజ్జ్వ చ
త్ప్రేమాదక్షాల్ కారకాలోచన విసారంబుల్ కళావిస్ఫుర
ద్విపదానంబులు గూల్ భుజావిసములు వ్యత్యాసింపఁ గాళింప ఖల
గమత్రాసాహిమిలా యనంబొలిచ్చిరా గంభీభరాగ్నామిన్నుల్. ౧౪

గీ. అంతఁజలకేళిజాలించి యబ్జముఖులు, తటతలంబునఁజేరి కుంతలములార్చు
కొనియురంబులఁ దలరించుకొనివిభూష, ణాంబరాదికములుదాల్చి యచటఁవరలి. ౧౫

గీ. మదలవనిఁ బ్రవేశించి మనసిజాత, దేవతాసార్వభౌముఁ డాశ్రితాంఘ్రిఁ గోరి
సరస కిసలయులసిత రసాలసాల, మూలమునఁ గ్రొప్పుట్టినంటి మోఁకరింప. ౧౬

క. నిగనిగమను తొగరారా, జిగిలెపయిన్ మృగమదంబు సాంకసముగరుగ్
మొగిగలిపి యలికినసుంగ్రిం, జిగిత పుష్పములిడివిచిత్రించియున్ ౧౭

గీ. అందుఁగొందమ్మిసెజ్జపై నిందిరాత్మ, మూరుగస్తుకిచే వ్రాసి యరియుఁదరిని
రతిని విభ్రమింపి మందమారుతవసంత, శుకవనప్రియ మధుప శారికల వ్రాసి. ౧౮

గీ. పత్రపుష్పగంధ ఫలమధురసములఁ గోరిపోడశోప చారవిధులఁ
బూజచేసి పూవుబోఁడులాతతభక్తిఁ, దగిలియిట్లులనుచుఁ బొగడిరపుడు. ౧౯

సీ. దండ ముద్దండదోర్దండ విమండిత చండపుండేక్షు కోదండసనిత
జోహారు సరసఫలాహార మృదుతర వ్యాహారభాతీరవా హనీత
వందనంబిందిరా సుందరీహృదయార విందసంధానితానందనీత
నతి శతక్రతుముఖాదిత సుతస్తుతమహా ద్భుతఘనవిక్రమ ఖ్యాతనీత
మోడ్పుకేలుగేలు సమధికాంబుజభవాండ, ఖాండసంకల్పితాఖిల ప్రాణిహృదయ
భావనాప్రక్రియాచణ స్ఫీతశాత్య, ఘాతకారక విశిఖసంఘాతనీత. ౨౦

క. మాకాయభూరిలోదరునకు, మాకాయరమాసతీకుమారాయమనకో
దాకాయరతిపథూటికి, దాకాయవియోగినీజి దాకాయనమః. ౩౧

మత్తకోకిల. గాలి తేరును దుంటవిల్లును గంధుతుమ్మెదనారియుం
బూలకోలలు నీకు జక్కమును పుల్లమావులు గాలఁగా
వాలి మైమగలంబపంతుల నల్లివిల్లిగఁగాచిజాయేల్
మేలుబంటువు నిజాను తెంపుఁగ మేము నేరజాయమన్మథా. ౩౨

గీ. అని మనోభవు గొనియాడి వనజపవన, తెల్లఁగుసుమాసవము గోలనిచ్చవుట్టి
కనకఘుటమున సీధువునినిచి పసిఁడి, కోరలంకోటి నద్దించుకొని చాలంగి. ౩౩

గీ. సుముఖు గుట్టుకునఁ గొల్లుచుఁ గొసరుకొనుచు
జవులుమాదుచు నిధియపా సరసమధుర
వస్తువనికొనియాడుచు వానపల్లకు
జొక్కుచును సోలుచును దొర్లి వఁజొప్పిరపుడు. ౩౪

క. కుమ్మరిసాకవిధంబునఁ, దిర్గుమరఁగాఁజొచ్చెఁబుడమి దిదిగారనిపుడు
మ్మమ్మ కనుంగొవరేయని, పిమ్మటగొనిరాతుజాకేలు బిరబిరఁదిర్గిప్పె. ౩౫

ఉ. పన్నెరబావ వాఁజలుగుఁ బయ్యెదదియ్యకు చంటిమీఁదఁ జే
యియ్యకు మేన్గుఘాడుమవ వేగిలిగింతలు పెట్టరాదు నీ
నెయ్యము చాలుఁగొట్టకుము నిబ్బరపున్నది రామదంబునం
దొయ్యలియొతుజా మైమఱచి మాలివపంకరంగఁ జాగెపయ్యెదా. ౩౬

క. చెపవింటిశాత తాతా, పడఁకైకొని నన్నుఁజెనక వచ్చెదవవావా
యొడలెఱుఁగవాయని తుర్గిచ్చుచు, పడఁతులు తలమిన్నగూతుజా శరపకనవ్వె,

సీ. తుంబురుండినై నాతో గానముననంచుపీడన తఁగదవల్ పాడె నొకతె
రఘపనాకనయు సతజానకళా విధినంచు వెపవెడ గంతులువేర్చి నొకతె
రతినాథసరిరాజు యుంచిగోపనున నంచుమించుపూనిక వెక్కిరించెనొకతె
వాణివాతోపాటి వచ్చునెచదువున నంచుఁజేర్లించు గాఱు లాడెనొకతె
బహుళతరుఫరసంజాత పత్రియూల, ఫలకుసుమసారశీకజారా మిలితమధుర
హారుణీపాన కలనా ప్రమథజామాన, మరభరోన్మాదమున నెదమరపుగదిరి. ౩౭

సీ. మదిరాక్షియొక్కతె యిది ప్రియుండరుదెంచె నంచుబయల్ గాఁగిలించుకొనగు
నెలఁదియొక్కతె భతజా విడెముఘుట్టెడనంచుఁ దివురొప్పఁగానోరు దెరమకొనిరు
జెలువయొక్కతె పతి జిలుగుఁబయ్యెదయూడ్చె నంచులొత్తువఁ జేతులానుకొనిరు
పడఁతియొక్కతె నీవిసడలించె విభుఁడంచు మరునిల్లుహాకేల మూటుకొనిరు

నింతియొక్కతె ధవుఁడు గిల్గింతలిడియె
నంచు నెమ్మేనఁ బులకములంకురింప
నులికిపడుచుండె నయ్యారె బలితమైన
మధుమదోన్మాదమున నొడల్ మరచియపుడు. ౭౮

సీ. అక్కడక్కడనిల్చి గుఱిక్కిళ్లుమిఱింగుచు సురకుదారెదరేల చుక్కలార
చేయెత్తి మొఱిక్కుచు సీధువుఁదెమ్మని తవిలి వేడెదరేల తరువులార
పాదలమాటునఁజొంచి మదిర మ్రిచ్చిలిపోవ మిత్తిచూచెదరేల మెకములార
మాఱికులపైఁజేరి మధువుగ్రోలఁగఁగోరి చెలఁగికూసెదరేల పులుగులార
యాసవమునాసవెంబడి వంటిజంట, వీడకుండెదరేటికి నీడలార
యనుచుగొందఱు వినబోదులాముమీఱి, పలువరింపుచునుండిరబ్బురముతోప. ౭౯

గీ. అట్లు వనవీథిఁగ్రీడించి యనుఁగుజెలుల, బెరసి క్రమ్మరనగరున కరుగుచున్న
పాండ్యనృపపుత్రిఁగనుగొని పాండవేయు, డెదమువందావహింప విశారదునికమెన్ని.

క. ఎవ్వరిచిన్నది యీయాయెల, జవ్వనిపూవింటిమేఁటి సామరికేలన్
నివ్వటిలు మెఱుఁగుబాయల, క్రొవ్వాడి కటారియనఁగఁ గొనబువహించెన్. ౮౦

ఉ. అద్దిరదీనిముద్దు మొగమచ్చపు పున్నమచందమామతో
నుద్దిరకన్నుదోయి వికచోత్పల పంక్తులనేలఁ బాలుమెల్
నిద్దపుటద్దపుంబలక నిగ్గులవెగ్గలు వక్కు చెక్కులీ
ముద్దియసోయగంబరిది మోహముగొల్పె మనోబ్జవీథికిన్, ౮౧

ఉ. కన్నులవింటివిదంట శితకాండపరంపర గుమ్మరించునీ
యన్నులమిన్నకన్నుగవయద్దిరగద్దరి తేఁటిదాఁటులన్
బన్నమునొందఁజేయుఁగద బాలనిగారపు సోఁగవెన్నరుల్
క్రొన్ననబంతులం దెగడుఁగొమ్మమిటారపు గుబ్బగుబ్బలున్. ౮౨

సీ. తుమ్మెదల్ నెలవిండ్లు తొగలుసంపెంగమొగ్గ కీరిలద్దములు మగరాలుకెంపు
దరయుమృణాలముల్ తమ్ములుజక్కవల్ భుజగంబు తకగలు పొన్నపువ్వు
సింగంబు పులినమరంగులు దింపెనపూవంటు కబ్బముల్ పాదులుకమఠ
ములుచిగురాకులు ముత్తియంబులు వటఫలములు ఫలకలు బంగరంబు
గూర్చి నెత్తమ్మి పూజూతికొంతలేని
ప్రోడతనమూని యిమ్ముద్దు బ్రువ్వబోడి
బోడిమీదలిపడ నొనరింపఁ బోలువట్లు
గాకయుండిన నీసొగుసగలదెయెందు.

ఉ॥ కన్నుల విందటంచు దేవర జగంబు భ్రమింపఁ గనిష్ఠమేల్పనా।
ర్యన్నికహాని బంగరుపళా రంగులచంద్రప్రభాస్వయే మొనా।
కన్నులకబ్బురంపు జిగిగ్రొవ్వలు మనుండియయాలుప్పతి।
యన్నులమిన్న సోయగము హాసుడ కెంతయునాస కొల్పడిక ౧౪
ఉ॥ గుబ్బికవుంగలింపుమని గుత్తపు గుబ్బలు కేలనొక్కుచున్।
మచ్చిక శౌచ్ఛ గ్రచ్చుకొని మాటికి జక్కరమోవియానుచున్।
నిచ్చలుదీనిఁగూడుకొని నెమ్మి వసింపకయున్న నన్నహా।
పచ్చనివింటి దంటవలు బాముల బెట్టక నిల్వనిచ్చునే ౧౫
క॥ అనియుని వారిణమోహాం। బునదనరుచుమన్న పాండుపుత్రునిఁగని యు
ట్లనియె విశారదుఁడప్పుడు। వినయ వివేకాతిశయము విస్తరిలంగన్ ౧౬
గీ॥ అవనినాయక మలయధ్వజావనీశ। తిలకుగారాబు పట్టి యాకలికిమిన్న
పేరుచిత్రాంగద యటంచు దా చారురూప। కులసుశీలాది గుణముల వలను జూపు
క॥ అనిన విశారదుఁగన్గొని। యనియెధనంజయుఁడు మణిపురాధిపు పుత్రికిం।
జని మారాకయుం దలఁచిన। పని యారాజునకుఁ దెల్పి పరువడి రమ్మా. ౧౭
సీ॥ అనుడు విశారదుఁ డప్పుడె మణిపురంబున కేగి యమ్మహీభుజునిఁ గాంచి
యతనిచేత సపర్యలొంది యాసీనుఁడై కొని వాసవి యచటికి వచ్చుటయును।
వనమున జిత్రాంగదను గాంచుటయు దానిఁగూడి మింఁ డెందమునఁ గోరుటయును।
జెప్పిన సంతోష చిత్తుఁడై యవ్విభుండర్జును సన్నిధి కప్పుడేగి యనేక
నేకభంగుల నతని బహూకరించి। తోడుకొని తెచ్చియొక్కపెద్దమేడలోన।
నిలిపి మజ్జన భోజనాదులఁ బరితృప్తు। హృదయుఁగా, జేసి యుడుగర లిచ్చియంత.
గీ॥ పౌరిజ్ఞులఁ బురోహితామాత్యబంధుజనుల। నెల్లరావించి యవ్వృత్తం బెఱుఁగఁ జెప్పి
శుభముహూర్తకాంబు నియమించియు భిమతముగ। లలిఁబురమునంతి పురమునలంకరించి
సీ॥ మంగళతూర్య మృదంగ నిస్సాణ కాహళ భేరికారావములు సెలంగ
క్రమముగా గణికానికాయంబున తిగాంపఁగరదీపి కాసముత్కరము మెరయ।
బిరుసులు చివ్వలు మెఱుఁగు చంద్రవర్ష్యపులును నభోవీధి మెఱుంగఁజేయ
మేదినీదివిజుల వేదనాదము లోషర। తమిబేర టూంద్రుల గీతములుం బాడ
సకల వైభవములతో సజన విభుండా. నికుగారాబు పట్టినుత్తమగుణ ప్ర
చారుఁడగు సవ్యసాచికి దారవోసి, ప్రేమవిధ్యుక్తపద్ధతిఁ బెండ్లిచేసె ౧౯
వ॥ అట్లు మహోత్సవంబు గనుద్వాహంబొనరించి, మలయధ్వజావనీవల్లభుండల్లునికి
గజతురగరమణీమణి భూషణాంబ రాదికంబులు మగరలోసంగి గాఢప్రేమంబున

న నలిచిన మోహంబునయ్యర్జునుండు చిత్రాంగదా మహాలివేణింగూడుకొని గాఢపరిరంభ చుంబనాది సంభోగలీలా విహారంబుల నుల్లసిల్లుచు గొన్నిమాసంబు లచ్చట నివాసంబు జేసి యంత నారాజు చేతననుజ్ఞాతుండై యందులందరలి. ౯౨

క॥ దక్షిణ పుణ్యక్షేత్రము, లీక్షింపుచు నరిగి యరిగి యెమటంగనెనరుం,
దక్షిణమోక్ష సంగ్రహ. దీక్షన్ సౌభద్ర నామతీర్థోత్తమమున్ ౯౩

క॥ కనితత్తీరాంతరమున, మునుఁగంబోవుటయునచటి మునివరులోహో,
చనవలవదుసువిస్మయపు, గునవొకనక్రంబు మెలఁగు ఘోరాకృతితోన్ ౯౪

గీ॥ వారిమునుఁగఁబోవు వారినిందులనని, వారితోఁ గ్రొశక్తి వారిచరము
పట్టిమింగుచుండు వట్టిమాటలుగావు, పోవవలదు వలదు భూపచంద్ర ౯౫

క॥ ఓ ఈడయుకొల్లఁదున, నూరేఁడుల బట్టిబలిమి నూల్కొనుచుండన్
గాలు మొసలి యొక్కటిమూరి, మీఱఁగ జంతువుబట్టి మ్రింగుచునుండున్. ౯౬

సీ. మోక్షంబునకుఁబోవ మొసలెత్తుకొనిపోవు వనెడుసామెత నిక్కమగునటంచుఁ
జొరబోవవెఱతు రెవ్వరునిందులోన నీవతిసాహసమువూని యరుగఁదగునె
యనవలంతిగనవ్వి యర్జునుండప్పుడే వెఱవకనీటిలో నుఱుకుటయును
దపణంబెలర్పంగఁ దటుకున నెగసి నక్రమువట్టుకొనిన నక్కవ్వడియును
నిడమకరముఁబట్టియయ్యెడమకరము, సేప్రనెవార బైలికి నీడ్చివైచ
వైచుటయు నదినైజరూపంబుబాసి, రహినిజాపర కల్పనబ్రంబుదోప. ౯౭

ఉ. గుత్తపు గుబ్బచన్నులును గ్రొత్తజగాజిగి కావిమోవియున్
భిత్తరితళ్కుజూపులును నిద్దపుముద్దు మెఱుంగుబుదమ్మియు
న్మత్తమయూరపింఛ నిభమంజులవేణియు గల్గిలీలతో
వత్తఱిఁదొంటిసోయగపు టచ్చరయై తగమ్రొక్కినిల్చినన్. ౯౮

క. ఆరమణీమణిఁగాంచి ఫ, ల్గునరమణాగ్రేసరుఁడు గరంబబ్రమెసం
జేరఁగ నతిమృదుమధురసు, ధారసధారల్ స్రవింప దానిట్లనియెన్. ౯౯

గీ. ఉవిదమును నీవు మొసలివై యుండియిపుడు, లలితసౌందర్యవతివై విలాసలీల
నుండుటకుగారణంబేమి యున్నతెఱఁగు, తేటతెల్లంబుగామాకుఁ దెలుపవలయు.

క. అనవుండడి యిట్లనువిను, మనఘాయేనంచ యనెడు వచ్చరచానన్
ధనదునకు ననుంగ నాసఖు, లనుపమగుణయుతులు నలువురలమదురమ్మిన్. ౧౦౧

గీ. వారలలితసమీచియు వంగసౌర, భేయియనెడు నభిఖ్యల వెలయువారు
సౌరదిమేమెప్పురము భూమిచూడవచ్చి, కడలికడనొక్క యబ్రింపు కానగాంచి.

ఉ. కొప్పులువీడ బాఱనిరి గుబ్బలపైఁటలు జాఱసౌరకుం

జిప్పిలి మోము చామరలఁ జెమ్మటబిందువు లూఱి గోరికం
బుప్పొడి దిక్కువెక్కుచును బూవులుగోయుచు దేవిలానుమ౯
ముప్పిడిగొన్న వేడుకల ముచ్చటలాడుచుఁ గ్రీడసల్పఁగ౯. ౧౦౩

మ. సరస౯ వీవఁ దొడంగె నప్పుడు వనీసంజాత నానాలతా
తరుసంఘాత వినూత్నసత్ఫలలతాంత ప్రాక్తటీ మోద మే
దురనిర్యన్మకరంద బిందుమిళదస్తోకాభిరామక్రియా
పరిఖేలన్మలయాచలాగత జగత్ప్రాణాంకురశ్రేణికల్. ౧౦౪

క. అమ్మరుదంకురములు మే, చెమ్మటలుహరింపసంతసిల్లుచు హేమ
కొమ్మడిఁగొలఁకులఁ, గమ్మవిరుల్ గోయుచుండె గంజని యొకచోట౯. ౧౦౫

క. మునియొకఁడు తపముసల్పఁగ, గనియది చెఱుపంగఁ దలఁచి కదనువ జమునా
భినవవిలాసము వెలయఁగ, ననుపమగతి మెలఁగ నాతఁడు తాఁ గోపమున౯. ౧౦౬

క. మకరాకృతిమీఁ జంపునఁ, బ్రకటంబై యుండుగద విభాస్వరలీల౯
సకలాంగంబులు మీకేఁ, మకరాకృతినుండు జూంచి మదవతులారా, ౧౦౭

గీ. అనుచు శాపంబొసంగ మేమాత్మ బెగడి
విన్నబోవుచు గడు మ్రొక్కి వేఁడుకొనిన
నంతటదయార్ద్రసాస్ప్రతస్వాంతుఁడగుచు
సమ్మునీంద్రవతంసమిట్లనుచుఁ బలికె. ౧౦౮

ఉ. ఓపురుహూతనీలనిభరోపమ వైశికలార తప్పదీ
శాపము దైవికంబిది విచారముఁ జేటికి మీరలిప్పుడీ
రూపులఁ బాసి దక్షిణసరోవర పంచకమధ్యమంబులం
దోపికతో శతాబ్దముల నూనజలగ్రహమూర్తి నుండుఁడీ. ౧౦౯

క. అంతటు దీర్ఘాచరణ, స్వాంతుండర్జునుడు వచ్చి సత్వరమున నా
పాంతము గావించు మిమున్, గొంతయు నిజరూపరేఖ లొనయుం బూంచి. ౧౧౦

గీ. అనివచింప వియ్యకొని నీమరాశ గాంక్షించుకొనుచు నిందు చెరఁగి యెవరిలి
రూపులాలి గ్రమ్మరుచునుంటిమిప్పుడు, మామకీన భాగ్య మహిమంబులన. ౧౧౧

క. నినుగనుఁగొంటిని నేఁ జే, సినపుణ్యము చక్కనయ్యె శీఘ్రము ఐబున వ
క్కవతీర్థంబులఁ గలవా, యనుఁగుల రక్షించి కావుమని వేఁడుటయు౯. ౧౧౨

క. చనితీర్థచతుష్టయమున, మునుఁగుమందను బట్టుకొని సిదు మొసళుల నాల్గిం
టిని బట్టి బైట వేసిన, ననిమిష గాంతాలవామ దైవారలమిక౯. ౧౧౪

గీ. ఓమహానుభావ నీమూర్తిఁ గాంచుట, వలనమాకు సిద్ధింగలఁ గిత్తొంటి

రూపులానగలిగె నీపౌరుషంబు వ, ర్జింపదరమె యన్నిలింపులకును, ౧౧౫

సీ. చిరసామ్రాజ్యరమా ధురంధరుఁడవై సింహాసనాధ్యాసివై
పరమానంద మనస్సరోరుహుఁడవై ప్రఖ్యాతసత్కీర్తివై
యరిహృచ్ఛల్యకర బాహువిక్రముఁడవై యాకల్పసంస్థాయివై
ధరవర్ధిల్లుము పాండవాన్వయమణీ ధాత్రీధవగ్రామణీ. ౧౧౬

గీ. అనుచుఁ దీవించి యచ్చరలమరపురికి
హేమరత్నవిమానంబు నెక్కి చనిరి
కవ్వడియు నందు వెలుఁడి గోకర్ణశంభు
మాత్రిదక్షిణించి సద్భక్తి మ్రొక్కి లాసంగి. ౧౧౭

గీ. భాసమానగతిఁ బ్రభాసతీర్థంబున
కరిగి యందు విహిత గతిని దాన
ధర్మములును స్నాన తర్పణాదికము గా
వించుకొనుచు సాధువృత్తి నుండె, ౧౧౮

క. అని శౌనకాదిమునులకు, ననఘస్వాంతుఁడగు రోమహర్షణి వినిపిం
చినవిని యవ్వలికథయును, వినుపింపుమటంచు దవిలి వేఁడుకొనుటయును. ౧౧౯

మ. కవివిద్వజ్జన గేయ సాధుహిత భక్తత్రాణ ధౌరేయవా
సవనీలోపమ కాయ సంతతజగత్సంరక్షణోపాయభూ
దివిజానీక విధేయ శీతల ధరిత్రీభృత్సుతా ధ్యేయదా
నవదర్పీకర వైనతేయ తృషితామ్నాయా జగన్నాయకా. ౧౨౦

క. మీనకమఠకిటినరహరి, వామనవటు రామ రఘుప హరిజనయవన
ప్రాణాపహారకాదిక, నానాదివ్యావతార నతమందారా. ౧౨౧

మాలినీ. అగణితగుణసారా హాటకాహార్యధీరా
జగదవనవిచారా సంభృతాజాండభారా
నిగమనుతవిహారా నిర్జితారాతివీరా
దిగధిప పరివారా దీనతాధ్వాంతసూరా. ౧౨౨

గద్యం. ఇది శ్రీమజ్జగన్నాథ దేవదివ్య కృపానిరీక్షణ సంలబ్ధసారకవితా విచిత్ర కౌం
డిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్య పుత్ర సకలవిద్వజ్జనవి
ధేయ జగన్నాథనామధేయ ప్రణీతంబైన సుభద్రాపరిణయంబను
శృంగారరసప్రబంధమునందు తృతీయాశ్వాసము

క. ఆకృతియుండి తనమదిఁ, గోరికసమకూర్చహరికిఁ గుటుకముగలదా
సీరికిఁగూడదు మఱియే, తీరునఁదమిదీర్తును దృఢతరభక్తిన్. ౧౧
క. ఆపన్నరక్షణైకకృ, పాపూర్ణకటాక్షవీక్షణాన్వితుఁడగు నా
గోపాలకృష్ణదేవుని, శ్రీపాదములాత్మలోనఁ జింతించుటయున్. ౧౨
చ. కరములశంఖచక్రములఖండగతిన్ వెలుఁగొందనొప్పఁగన్
సరసిజరాగరత్నవిలసన్మకుటంబలరంగఁ ఫాలస్థలిన్
సురుచిరహాటకాంబరముశోభిలసుందర మందహాసభా
స్వరముఖుఁడై మురాంతకుఁడు వచ్చె రయంబకిరీటిచెంతకున్. ౧౩
గీ. అట్లు వచ్చినకంసాసురారిఁ జూచి, హర్షపులకితగాత్రుఁడై యవనిఁజాగి
మ్రొక్కి కరములు ముకుళించి పెక్కుగతుల, నుతులు గావింప నయ్యింద్రసుతునిఁ గాంచి.
క. నేమమరసినీమదిఁగల, కామితఫలమిఁకలభించుఁ గడువేగమునన్
లోమరుగకచనియుండుము, రాముఁడెఱుఁగకుండ నీవురైవతకాద్రిన్. ౧౫
గీ. అనుచునానతిచ్చి హరితెనపురికేగ, సంతసంబులోన నంతకంత
కగ్గలంబుగాఁగ నర్జునుఁ డుండటఁ బాసి, వాసిమీఱ రైవతకాద్రి పట్టిచనుచు. ౧౬
చ. అకుటిలలీలఁ గన్గొనియె నాతఁడు సంభ్రమసంభృతాత్ముఁడై
వకులరసాలసాలనికవద్య లతాంతమహాపరాగమున్
సుకరమరందపానరత సుందరబంభరడింభరాగమున్
ప్రకటితపద్మరాగమును రైవతకాహ్వయభాసురాగమున్. ౧౭
సీ. గంధసింధురఘటాగండగండోల్లాగ్ర నిస్సరద్దానంబు నిర్ఝరంబు
నిర్ఝరనికురుంబనిస్వనస్తనితవిభ్రాంతిమహోన్నటద్బర్హిణంబు
బర్హిణసంఘాత బహుళకేకారవ ప్రచలిత నిరవద్యపన్నగంబు
పన్నగపరివృఢ పటుఫణోదంచిత దివ్యమణిప్రభాదీపితంబు
చటులమృగయావిహారలంపటకిరాత, భామినీహారివక్షోజభాగలిప్త
కమ్రకస్తూరికాగంధగంధిలంబు, హార్యరాజంబు రైవతకాచలంబు. ౧౮
క. అందుఁబ్రవేశించెసం, క్రందనసంభవుఁడు చూతకాంచనకదళీ
చందనమందారావృత, కందరభాగమున మఠము గట్టుకయుండెన్. ౧౯
సీ. కనకసౌధాగ్రభాగములఁ బ్రిమ్ముప్రోడఁగిరిగహ్వరంబులఁ జరుగనోపెఁ
జీనిచీనాంబరశ్రేణిఁ గట్టుఘనుండు కాషాయవస్త్రముల్ గట్టనోపె
సారంగమదగంధచర్చదాల్చెడు భోగిభూతి మెయ్యెల్ల నిండ బూయనోపె
నవరత్నసింహాసనమున నుండెడు మేటిగండోపలములఁ గూర్చుండనోపె

గజరథతురంగ భటభృత్యగణము గొలువ
నుండునాశయండు కొండు మన్ననుడ నొప్పు
పట్టభద్రుండవు నిభుండవు పడఁతిఁ గోరి
పలుకుదెఱంగుల నిపుడు మఱలఁ బడెఁగఁ బోసె. ౧౦

సీ. బాలికామణి పేరు బల్కమానుడు పుణ్యసార నామ స్మరణము గాఁగ
బడఁతియాకార మెప్పుడు లోఁదలంచుట నిబిడ హరిధ్యాన నియతి గాఁగ
లలనసంభోగ కేళీవాంఛఁ జెందుటఁ బ్రవిమలానందానుభవము గాఁగ
గామినీరత్నంబుఁ గదియ నూహించుట ముక్తి కాంతానమాసక్తి గాఁగ
మదిన శేష ప్రపంచంబు మరచి పోయెఁ, దా సుభద్రాసతినిఁ జేరు నాసఁ గపిలి
దంభసన్యాసి వేషంబు దాల్చియున్న, దంపు వల కంత సెకఁ గ్రహింపలేమిగాదె. ౧౧

సీ. కర్పూరగంధుల కచవిలాసములకుఁ జిగురుబోఁడుల ముగ్ధ మొగములకును
జలజాతముఖుల వాల్గంటి చూపులకును దమ్మిలాలి బింబాధరంబులకును
గొమ్మల సిబ్బెంపు గుబ్బగుబ్బలులకు లలనల జిలిబిలి పలుకులకును
జెలువల నిద్దంపుఁ జెక్కుటద్దములకు వెలఁదుల శృంగార వేషములకు
ఘనజలవర్షాని లావార లనసవరము, బలువిరంబాటి పిల్లలు బ్రాసి వెలిఁగ
దిరుగుచుండు దురవాహాయు పురణిసాక్కు, నయఁడు సొనుతి నిగోరి చేసెటి మునుపె. ౧౨

క. అవిధమునఁ గ్రీడిసుధ, ద్రావనితా మణిని గోరి తపమునునలగతిం
గావింపుచు నున్నమెడలా, బ్రాహ్మణులము వసుంధరం బ్రాగిఁ దోఁచెన్. ౧౩

గీ. గ్రీష్మకాలమునను దమునురహీని దమూడిభా, నంటుగలుగఁ బ్రాణివనుల వెఱవ
నేవ్రవినికనది నేశ్వరుఁ బొందన్ను తె. మంబులన ఘు వాఘువడబుల ర. ౧౪

గీ. వాతిఁ గోరి యింద్రదవంగనుండు తివించు, చున్నవాఁడు చోద్యముదమునంమఁ
జూడవచ్చు బుచర సుంకరాంగు లోవల్లి, మెఱుపులనఁగఁ మింటిమొఱపు లేసఁగె. ౧౫

గీ. వనజముఖిఁ గోరి కృశియింప వలువఁ జింకఁ, దాపవేనమనో భీష్మతము ఫలించు
నంచుఁ గొమరొనకె లుఁగఁజాటించెనింద్రుఁ, ఘనన భోవీథి నురుము లేపుచు జెలఁగెఁ. ౧౬

గీ. తనసుతుం దర్జునుం జక్కఁ దరుణిఁ గోరి, తప మొనర్చుచునుంద దోఁ దక్షాపహారి
వఱియునని వజ్రిచల్లిన సలిలధార, లనఁగ ఘనవర్షధారలు మొనసె నుఱిసె. ౧౭

చ. అతఁడు పాథసంఘముల నంద ఱనోక్కట నెల్లఁబూనియా
తతగతిమిన్నుముట్టి దెశిదంబుగఁ జిమ్మెడు మల్లికాశర
ప్రతతులనం ధరాస్థలిం రాలెఁగడుఁ వనగంధుణితొక్కరాం
చిత్రనుపకార్యకుంజనఁగఁ జెన్నుపహించె సురేంద్ర చాపమున్. ౧౮

క. జాతులు కదుములు మొల్లలు, కేతకులిందిరా ద్రోణములు గిరిమల్లికలున్
నూతనలీలలఁ బూచిన, నీతలమున కెల్లనారపు నెరపుచునుండెన్. ౨౯

గీ. అవనిరత్నగర్భయను పేరుదనరుము, న్గలుగుటెల్లరకును గానఁ జేయఁ
దమ్మికెంపుగములుదాల్చెఁ బైవననింద్ర, గోపపంక్తులను గొరలెనపుడు. ౩౦

వ. అట్టి వర్షావసరంబున నర్జునుండా రైవతకాచలస్థానంబున వసియించి యుండెనం
త నక్కడ. ౩౧

క. శ్రితపరిపాలన శీలుఁడు, నతులిత కరుణాలవాలుఁడగు హరి నైజా
యతనమున కరిగి మాయా, యతినర్జును నటకుఁ దేఁ బ్రయత్నము చేసెన్. ౩౨

చ. పెరిగడలఁ బెద్దలం బిలిచి పెల్లుగ రైవతకాచలోత్సవం
బొగినొనరింపఁ గావలయు నూళ్లును బ్రోళ్లు నగళ్లు గుళ్లు బా
గుగఁ గయిసేయఁ బంపుఁడని గోపవధూప్రియుఁడానతియ్యెడ
జ్జగతిజనులీ రయంబసరసక్రియ నట్లొనరించి యంతటన్. ౩౩

గీ. కప్పురముమంచిగందము కస్తూరియును, గందవొడియును చాందుపాంకవము మొదలు
పరిమళద్రవ్యములు మరిబహువస్తు, జాలములు కూర్చిపురుషులు జలజముఖులు. ౩౪

క. నానామణి భూషణములు, చీనాంబరములు ధరించి చెలువలరంగా
నానగముఁ జూడవెన్నని, యానగమున్ గూడిచనిరి హర్షంబెసఁగన్, ౩౫

సీ. సాంబసాత్యకి హలిశాంబ రాహితగద ప్రముఖులు తమతమ పసిడితేరు
లెక్కి వధూటీ సమేతులై శృంగారవేషముల్ రాణింప వెడలి చనిరి
కరులశ్వములు శతాంగములు భటుల్ నటుల్ గణికానికాయములులు గదసికొలువ
భోజకన్యకయు సాత్రాజితి మొదలగు పట్టంపుదేవులు పదియునారు
వేలదివ్యాంగనామణులు బ్రోలఁబసిఁడి, యందలము లెక్కియురుగ సమగ్రవైభ
వాభిశోభితుఁడగుచు మురాంతకుండు, చనియె రైవతాకాచలోత్సవ మొనర్ప. ౩౬

ఉ. చిత్తరువారిత జీనిపని చీరకటిన్ ఘటియించి క్రొత్తను
న్నత్తపుతాపితా రవికె గుబ్బల నుబ్బల రారఁ దాల్చిమే
ల్పుత్తడి మానికంపుతొడవుల్ మెయిఁబూని సుభద్ర యేగెలో
హత్తినవేడ్కఁ గుందనపు టందల మెక్కి చెలుల్ భజింపఁగన్. ౩౭

గీ. అట్టులరిగి యమ్మహానగేంద్రము చేరి శౌరిసతులుదాను సంతసమున
వచట నద్రిపూజ లారూఢి నొనరించి, యుచితలీలఁ జెలఁగుచున్న యెడల. ౩౮

క. భద్రేభరాజయానసు, భద్రయుఁ దనమానసమునఁ బార్థునిఁ బతిగా
భద్రగతిఁ గోరుకొనియ, వ్యాద్రీంద్రంబునకుఁ బూజలర్మిలిఁ జేసెన్. ౩౯

గీ. చేసియుల్లాస లీల నిచ్చెలులఁగూడి, యమ్మహాభాగ్యమణి కంగరాగసీమ
వెలిఁగ్రిడించు నజ్జనకాలిఁ బూచియతులితామోద హృదయుండై యర్జునుండు. ౪౦

గీ. ఘోరసౌర సారసాత్తుల పలువంబు, గరుడభుజగ యక్షఖచరరాజ
ముఖులసోయగంబుమును గొనియాడదని, చ్చెల కాలిగోరు బోలగలదె. ౪౧

గీ. మున్ను వీనుల విందుగా విన్నదియును, గన్నులారంగ నిపుడు గన్గొన్నదియును
నెన్నరాక చందమైనది కెలమిఁగూర్చఁ, గలిగెఁబో దీనిఁ జూచు భాగ్యంబు నేఁడు.

సీ. వెలవెలఁబోవుచు విచ్చి పాలికయున్నఁ గఁదూని పలుమరు గుందచున్న
పారిపారి బిగిదప్పి పొరలుదుప్పతయున్నఁ జింకార్తి మదుగులఁ బడకయున్న
రాపుఁబడి వన్నెరామిఁ జెందకయున్న జతపీడికడలకు జగతగున్న
నీరసపద్ధతి నెతిఁ జట్టుపడకున్నఁ గాత్రిక్కు దళములు గాకయున్న
ఘనసుధాకర కలికా వనజ కటక, చక్రిపంకజరాగ కిసలములు
తాంగి కచపదనోరు నేత్రాంగ కుచర, దాంశుకాంతులతోడ నీడగు నిదియె సుమ్ము. ౪౩

గీ. అర్ధచంద్రుఁబోలు నలికంబునలినలి, కంబులను జయించుఁ గచగళమ్ము
లజ్జరాగ సదృశ మధురముధరముతో, నానజఘనమా ఘనము వనితతురుమ. ౪౪

క. నీలంబుల రోలంబపు. నీలాంబు దళంజరీల నిబిడ తమస్సౌ
వాలంబుల చమరీమృగ, వాలంబుల నేలఁ జాలు వనితకచంబుల్. ౪౫

సీ. కందుచేకురనిరాకా చంద్రబింబంబు ద్రాసంబుగనని పాలిదమ్మికెంపు
రాపులఁబడని తోరపుమించుటద్దంబు రామిఁజెందని బంగరపు సలాక
కరడుగట్టని గట్టుకట్టాణి ముత్తెంబు మెఱసి వెన్కాడఁ బోనిమించు దీప
కంటకావృతిలేని కన్నె గేదఁగి పువ్వు కసటి నిష్టజ వాదికాకరంద
మారయా గంధగజగామి యానచెలువు, మంచుకొని తద్దఁ గన్నుల పండువయ్యె
దీనిఁగనఁ గూడెఁ సౌఖ్యాబ్ధి దేలియాడు, కడిఁది భాగ్యంబు నాకింకఁ గలుగునే సుమీ. ౪౬

గీ. అనితలఁచుచున్న యెడఁ బ్రియంబాదిదేవ, తామహోత్సవమునరంచి తరలిచనుచు
ద్రిమోలఁగినపట్టుశాంబరీముని వరేణ్యు, గాంచి నిక్కంపు ప్రమానియాదరించి. ౪౭

క. వందనము చేసి స్వామీ, యిందుం డిగ్గిరికి మీర లేతెంచుటకే
చందంబంతయు వీనుల, విందుగ మాకెఱుఁగఁ జెప్పవేయునసతేఁడునా. ౪౮

క. సేతుహిమాచల మధ్యస్థితిలమునఁ గల్గు పుణ్యవిపినవిసం
ఘాతములు దేవతాస్థలు, లాతతగతిఁ జూచుకొనుచు సానందమునన్. ౪౯

గీ. వచ్చివచ్చి పుణ్యాశ్రమం బిది యొప్పు, నిమ్మహీధరేంద్ర మెక్కియిచటి
వింతలెల్లఁ గలయఁబరికించి యతినన్గు, నలువు మందుఁ దపము సాధుగతిని. ౫౦

క. అనుడునప్పుడా హలాయుధుఁ, డనురాగము మదిని నెలయ హరిఁగన్గొనియి
ట్లనునీ యతివరుఁ డోడ్కొని, మనపురికిం జనఁగవలె సమంచితభక్తిన్. ౫౧

క. వీరుమహాత్ములు విమలా, చారులు నిశ్చలగుణ ప్రచారులు వీరిం
గోరి భజించిన వారికి, సారమహాపుణ్యఫలము సమకూరుఁ జుమీ. ౫౨

క. మననగరున కీయతిఁ దో, డ్కొని చనియుద్యానవాటిఁ గొమరగు ఋషినే
ర్పునఁ బరిచర్య యొనర్పఁగఁ, బనుపుము జ్రసంబు మనసుభద్రనటన్నన్. ౫౩

క. భాస్కరనిభుఁ డగుకుహనా, మస్కరికి నమస్కరించి మహితకృపాచే
తస్కుఁ డగు నానమోగ్రమత, తస్కుఁడు నితాంత సంమదంబునఁ బలికెన్. ౫౪

క. ఓతాపసేంద్ర కులజై, వాత్సక మామనివి వినియవశ్యంబుగనీ
చాతుర్మాస్యము మాపురిఁ, జేతోమోదంబుతో వసింపఁగవలయున్. ౫౫

క. అనుచు గదాగ్రజుఁ డాడిన, విని కపటతపోధనుండు వినయంబునన
ప్పనికియ్యకొనిన నాతనిఁ, గనకరథారూఢుఁ జేసి గౌరవమెసఁగన్. ౫౬

గీ. ఆప్తబలయుతులై యంతహలియు హరియు, సరభసంబున ద్వారకాపురముఁ జేరి
సుందరాత్రియు కేలికామందిరాంగ, ణాగ్రపుష్పిత లీలావనాంతరమున. ౫౭

మ. వలిఁగప్రంపుటనంటి బోదియలకేళ్ మేటిపన్నీటిచాఁ
కలపొంతన్ సురపొన్న గున్నల దరిన్ గాటంపు వాటంపు వె
న్నెలరాజాలయమౌంగు రంగుల నిరిన్ విప్పారు నప్పారుటా
కుల మేల్పంగరు మేడలో యతిశశాంకున్నిల్పె మోదంబునన్. ౫౮

గీ. రాముడప్పుడు తద్దయుఁ బ్రేమతోసు, భద్ర రావించియయ్యతి ప్రవరునకుస
పర్యలొనరింపు మిందుము ప్రతిదినంబు, భద్రమగునీకు సంశయింపఁగ వలదు. ౫౯

క. ధన్యులు త్రిజగన్మాన్యులు, సన్యాసులు వీరిసేవ సలుపఁగ భువిలోఁ
గన్యలకు హితముగావున, నన్యవిచారంబు మాని యరయుము చెలియా. ౬౦

క. అని నిజసోదరి నిటువలెఁ, బనిగొనపి బలుండు ప్రబలబలయుతుఁడై చ
య్యన నంతర్ద్వీపమునకుఁ, జనియె శివోత్సవ మొనర్ప సంరంభమునన్. ౬౧

గీ. అపుడు కృష్ణుఁడు భోజాత్మజాది సతుల, మంతనంబునఁ గనిపల్కె మనకడాని
బంగరపుబొమ్మయైన సుభద్రఁ గోరి, యర్జునుండిట్లు సన్యాసియైనవాఁడు. ౬౨

గీ. ఇతఁడు గవ్వడియని మది నెఱిఁగి సేవ, చేయఁబోక సుభద్ర లజ్జించియున్న
నోచనాటికమిడి యరయుచుండ గాని, కాదికేమీరెల్ల నూరకుండెదరు సుండి. ౬౩

క. అనిచెప్పి నీరిపిఋఁదనె, చనెహరియున్ రుక్మిణియును సత్యయు నరునిం
గని యన్నసోదరులపై, నెనరున్నది నిరుమదినినిండా రంగన్. ౬౪

గీ. భద్రగజయానయైన సుభద్రగౌరి, భక్తిసేవించుమాని యిప్పగిదిఁగాసి
కోర్కెమతినైన వాయన్న నొర్చిపిల్ల, వనుచుమాలోలోనగుసగుసలాడి చనిరి. ౬౪
గీ. అంత సుభద్రఁ గృతిరిసమయాతిన యునకు, సేనగాలిమునికి యనవెత్తిఁలు లుకొంద
బలమిసంబడిచనుఁగోరసిగపుఁదేలరి, ననమాలా మోగమనురస్వాంతయగుచు. ౬౫
సీ. చిలుఁగుచందురుకావి జీబుపావడయుమై సరిగంచువలువపైఁ జాలువింపఁ
గడితంపు మగరాలకమ్మలు జగడాలుచెక్కుటద్దంబులఁ జిందులాడ
ముత్తెంపు హారమ్ములజీ ముత్యాలపేరులు ఘనసీసు సుయాగ్గలూఁగ
కులుకుసిబ్బెపు గిబ్బిగుబ్బలపైరాణి బెనఁగు కంచుప్పని బిక్కటిల్లఁ
గనకకంకణ ఝణఝణత్కారములును నంఁతి మొలనూలు గంటలు నందియలును
క్రిందుసేయంగఁగలపంపుకొప్పునాపు, తెమ్మెనలఁ బర్వవచ్చె మునీంద్రుకడకు. ౬౬
గీ. అట్లువచ్చిన నవమోహనాంగి దక్క, దర్శనముచూచితలవంచి దండమాని
పలుకరించక జపమునెపంబు వట్టి కన్నుఁగిటయున్నఁ గాంచి యక్కలికమిన్న. ౬౭
గీ. వినయమునఁ జేరమోడ్చుచుఁగాపింప నంత, సేవలుంగల నిలిచి యంతాపసేంద్రి
దేవతార్చనకుఁ దెత్తునాల, తాంతఫలపత్రిగంధ జలాదికములు. ౬౮
క. అనవుడు నాతండిటువలె, నొండొరుల మటంబు దంభ మునివరగఁజేసు
పినవానీ మంతవహి, జనరత్నం బాత్మలోన సంతసమొనఁగన్. ౭౦
సీ. తనమోవినిబదియుట్టి పనితేనె సిప్పమాగురి నమితసమ్యక్కలములు
తనమేనినొప్పగు పట్టి. ని మాపుపోలికేఁ గోపులామల దివ్యకుసుమములును
తనగుబ్బలిటునంటి పసివాటు వదువున సుకరవదినాట్ల ముకులములును
తనపల్కులుటునంటి వనియలుంగఁగఁ బేయుక్రైపటిఁ గర్పూరఖండములును
తెచ్చియందిచ్చె రత్నపదీప్యమాన, కనకకంకణ ఝణఝణత్కారరవము
వింపుఁబసుకాత్ముఁ గపటయోగింద్రు వసను, చకితసారంగ శాబకాదనయన. ౭౧
క. అటువలెనందిచ్చినన, కుటిలాలక ముఖకపోలకు చకచకఘున
స్ఫుటునిభ్రమములుఁ జూచుచు, నటునటు, గడబడఁగ దేవతార్చనఁ జేసెన్. ౭౨
సీ. పరిమళము దమ్మితావులు సుగంధము గాఁగ బోఁటినవ్వులు మల్లెపూలుగాఁగ
పదవతినగ్గావి పదవి పక్కెరగాఁగఁ గలకంఠిగళము శంఖంబుగాఁగఁ
గలికి చన్గుబ్బలోసనకలశద్వయము గాఁగ సతితళుకు చూపు లారతులు గాఁగ
భామకీల్జడ ఘమఘమాంకురము గాఁగఁ రమణిపాణులు పల్లవములు గాఁగఁ
దలఁచిహృత్పద్మం కద్రి కాంగాసనమునందుఁ, బువ్వుబోయకదేవతాపూజసేసి
బాలికాకలికకు మహోన్నముగోరి, యతిమువంబున శాంపదియతి వరుండు. ౭౩

క. అతులిత భయభ్రాంతను, స్థితమతి నయ్యతి వరునకు నేర్పొదవ నమ్మను
వ్రతవేణి రసిరన్నము, లతి మోదంబొదవఁ దెచ్చి యటవడ్డించెన్. ౨౪

చ. అలికులవేణి యిట్లొసఁగునట్టి ఘృతప్లుత భక్ష్యభోజ్యముల్
కలయఁగఁ జూచుచుండుటయు కాని యొకింత భుజింపనొల్లఁడా
కులుకుమిటారి వెడబపు గుత్తపుకంచెలలో వెలుంగున
గ్గలపుబెడంగు గుబ్బగవ గాంచు పరాకున నాతఁ డెంతయున్. ౨౫

క. చేరికతోఁ బ్రణమిల్లిఁ గోరికదీరంగ భిక్షగొనుఁడని యనిన
న్నారాయణయని పలుకున్, గారుడపుంచబిసమిన్న గౌరవమెసఁగన్. ౨౬

గీ. అట్లు భక్తితోడ ప్రాంజలియై మేరి, నున్న కన్నెఁ జూచి యున్నరుండు
చిత్రబాణ చూతశితశిలీముఖపాత, ఘూర్ణమానసాంబుజాతుఁడగుచు. ౨౭

క. నందాదిక బృందారక, సుందరులన్ ముందువరిసి చూచెమె నారి
య్యిందుముఖిఁబోల నేర్తురె, సౌందర్యకళావిలాస చాతుర్యములన్. ౨౮

చ. పలుకులు తేనెజాలు, మెఱుపైఁడి సలాకును బోలు. వాలుఁజూ
పులు వలిగండుమీలు, కనుబొమ్మలు మారుని విండ్లనేలు, గు
బ్బలు బలుబొంగరాలు, కచపాళి ఘనాఘనలీలఁ గ్రాలు, నీ
చిలుకలకొల్కిమేలు వగ చిత్తము తత్తరమొందఁ జేసెడిన్. ౨౯

చ. బలు గుజరాతి కెంపు జిగి బాముకొనెన్ నును గావిమోవి, క్రొం
దళుకులు నిరమనించు విలుదంటచొకాటపు మించుటద్దపుం
బలుకులు చెక్కుటద్దములు బంగరు రంగు గరంగఁ జేయు మే
స్థలిగిన దీనిఁ గూడక సుఖంబెదఁ జేరునె తాపమూరునే. ౩౦

చ. అని మదిలోఁ దలంచుఁ జెలియానన పద్మమెగంది గంగనుం
గొని తలవంచు నించు మతిగుప్పునపైఁ బరగించు నించువి
ల్తుని విరితూపుసోకులకుఁ దూలుచుఁ జాలఁ జలించుఁ దద్వినూ
తన తనుహావభావలలితంబులు సారెకు సెంచు మించఁగన్, ౩౧

సీ. గ్రీవోషమున్నని గంధసారము దెమ్మ ఘనవేణి మధురోదకమ్ము దెమ్మ
చక్కెరబొమ్మ యచ్చపుపానకము దెమ్ము లతకూనకుసుమవల్లరులు దెమ్ము
చంద్రాస్యనీహార సలిలపూరము దెమ్ము కొమ్మసారఫలోత్తరమ్ము దెమ్మ
రంభోరుకాండకపళ్ళింపు బల్కులు దెమ్ము సారంగనయన కస్తూరి దెమ్మ
వేళదప్పక యుండవే వేగ నతను, దేవతాపూజ నక్రియ దీర్ఘవలయు
నను చమరిఁ దెచ్చినయపియు తేరఁ, బనుచుఁ జెలిబిభ్రమములు నన్గొనఁగఁ గోరి.

క. కొమ్మావలి జెక్కులుగవ, దమ్మార న్మాఘరాపరాగంబని తాం
దమ్మునవించుక భ్రమసితి, బొమ్మా యని కేలనంటెఁ జొక్కుచునంతన్. ౧౩

చ. మినుకుకడాని బంగరవు మేల్ రవణంబులు చల్వవల్వయుఁ
నునుగప్పురంపువీడ్యములు నుగ్గుమ్మగిమవగంధవర్గ్యలున్
దినమొకవింతగా మదవతీమణి దిగ్గున నొయ్యనొయ్యఁగ
గ్గొనియొనలేనిపూర్తి నృపసంజముఁ డంతియుఁ వర్తింపుచున్. ౧౪

మ. బలిమిం గౌఁగిటఁ బట్టఁగాఁ దివురుఁ గోపంబూని కాదంచు దం
తులు గావించి పెనంగినన్ సఖులు దోడ్తోఁ గన్య గావింతురి
క్కలకంఠీమణి చిత్తవృత్తి తెలియం గాఁ దాను తే నట్టుగా
వలవంతం దునచుట్టునాఁడు ననిలో వాంఛానుచింతింగ్నపుచున్. ౧౫

వ. అత్తెరంగునఁ బ్రహ్మహాంబు నప్తరోగిరి హోత్రి సేవ గావింపుచున్న సన్న సేంద్రచం
ద్రుండు దానింగవఁగూడు కోరిక లేరకలెత్త సెప్ప దెప్పుడని తమకింపుచున్నయెడ
నంతనొక్కనాఁడు. ౧౬

గీ. నరునిరూపగరిమ నరుతెన్న మునువిందు, నట్టి నేపమితని యరిగుఁడాపె
నగౌఁడురాజు భిక్షుఁడగు టెట్లోకరిఁబోల, నొకనితేరనునుజు లుద్విలోన. ౧౭

క. అనసరళము సిగముతయొఱు, మనమున నిపాగా సుభద్రమాయాహానీం
ద్రున కప్పటిపలవర్చన, లానరింపుచుఁ జెంతనొంటి నున్నటిసుమహన్. ౧౮

శా. భావప్రోద్భవ వీరపుంగవుఁడు శుంభద్బాంధవాలంకృత
జ్యావల్లీధయుదార్భటుల్ నిగుడమాత్సర్యంబవార్యంబుగా
నావివ్వమ్మ్యని డాసియేసెఁ దుఁ బ్రబద్ధలీల పానస్థుఁడై
పూవుందూపులు పింజపింజగనువం బుంఖీభవింపంబునన్. ౧౯

క. అటువేయ సోలయుతఁడు, కుట్టిలాలకఁ గాంచి ముద్దుగామాలినీడే
తటిలోనఁ జెంగ్షి గాఁగల, డెటులన్నను దృక్కొంర మిపు జటిఁగింటున్. ౨౦

క. రాజమురాశము నీపద, రాజీవముఁ దొరికె నిలిచ రాజుత్తమునిన్
రాజశుకము కేల్విట్టనా, రాజానన యిది వివాహారతిసూచకముల్. ౨౧

గీ. అనిన లజ్జాను మోదంబు లినుమడింప, ముక్కుముక్కింమిక వంచియమ్ముగున్న
మేటిసగడంపు కంబంబుమాటు పేర, యాలఁతి తెలినవ్వు జతుకొత్త నిలిచియుండె. ౨౨

గీ. నిలిచి వీయమవాలిష్టులు నేనానర్చు, సేవకలరారి యుట్టులాశీర్వదించి
పలికెదని సంతసిల్లి యక్కలికమిన్న, చీలునగిను సత్సుగమ్మునఁ జెంగలింప. ౨౩

గీ. గుత్తపుమిటారిమువ్వలు నొత్తగిలిన, యుత్తరీయంబు చక్కఁగ హస్తకాలిపి

బెడఁగుకెంపులముక్కెర పెదవిఁబోదల, వలఁతిపలుకులఁ దేనియల్ చిలుకఁబలికె.

ఉ. ఓయతిచంద్ర మీరుగనకుండు నదీనగరిప్రసిద్ధ దే
వాయతనంబులుంగలవె యారయనివ్వసుధాతలంబునం
దేయెడనైన భారతకులేంద్రుని నర్జునుజూచినారె మీ
రాయత సత్కృపాకరిమనంతయు నాకెఱుఁగంగఁ దెల్పరే. ౯౫

సీ. ఇంద్రనీలపుఁదాలు నేలుచామనచాయ మేనువాఁడలఁతిలేఁ గౌనువాఁడు
కొదమతుమ్మెదగిమ్ము నదలించు సోగపెన్నెరులవాఁడొంపు ముత్తరులవాఁడు
మఱియుపున్నమచందమామ నెగ్గులువల్కు మొగమువాఁడరిది సోయగమువాఁడు
తమ్మిఱేకులఁ గెల్వఁ దమకించు నేత్రయుగమ్మువాఁడు వెడంద ఱొమ్మువాఁడు
దంబుగలవాఁడు బవరిగద్దెంబువాఁడు, కంబునీకాశరుచిర గళంబువాఁడు
నాఁడు మేనత్తకొమరుండు నా కవిభుడు, మాఱుఁడర్జునుఁ డభినవమారుఁడతఁడు. ౯౬

గీ. అరయనొక్కబ్దమాయెఁ దీర్థాచరణము, సలుపజనుఁ దెంచె నందందసంచరించి
మరలఁ జనునెడ నిప్పురమార్గమునను, వచ్చునో లేక యాత్రోపవర్తి చనునొ. ౯౭

కం. ఉనుడువతండేమేమీ, ననునడిగెదవాసురేంద్ర నందను పైనీ
కనురాగమింతగలదో, యనుమానమమాని తెలియ ననుమానవతీ. ౯౮

కం. గోకర్ణక్షేత్రంబున, గోకర్ణాభరణుశివునిఁ గొలుచుచుఁగొన్నా
ళ్లేకతముననే నాతఁడు, నేకగ్రీవముగనుంటిమిభవిభగమనా. ౯౯

మ. అతఁడానందమునన్ సమస్తకకుబంతానంత పుణ్యప్రదా
యతదేవాయతనంబులున్ గిరులరణ్యంబుల్ నదుల్ పేర్లతముల్
ప్రతిపక్షక్షభజియించుచుంచునుచిత వ్యాపారమేపారఁగా
నతఁడేమేనుయి యున్నవారముసుమీ యంభోజపత్రేక్షణా. ౧౦౦

కం. ఆయర్జునుడిచాయను, మాయామునివేషమూని మలయుచునున్నా
డీయిక్కవ నీవెఱుగవు, గాయొక్కంతయిన మత్తకరివరయానా. ౧౦౧

గీ. చెలియ యితడర్జునుండని తెలిసినపుడె, నాన డెందంబులోనఁ బెనఁగొనంగ
నిచటనిలువక మాటాడ కేచటజుడిగి, చనియెదోయని సంశయంబెనయుజూమ్మి.

వ. అని మఱియు సైరింపరాని మోహాయత్త చిత్తంబునం దత్తరింపుచు నిట్లనియె,

కం. నీకై వట్టుటకైనే, నీకైతపమూనినైతి నేనజునానుఁడనే
నాకొర్కె దీర్పుమిప్పుడు, నాకోపమ తనువిలగ్న వాలీకముఖీ. ౧౦౪

ఉ. ఉన్నటనాటనుండియును జేడియనీదగు చెల్మిఁగోరినే
నన్నలఁ దమ్ములంబ్రజల నంపకపిక్కడు వెట్టియుంటినీ

గన్నులఁజూచినేఁడ్కనిటు కైతవవేషము పూనివచ్చితిన్
సన్నకసన్ననీబిగువు చన్నులనొత్తి కవుంగిలింపవే. ౧౦౫

చ. ఆఁతనరీతియొల్లఁ దలియన్వచియించి కవుంగిలింపఁగా
ర్జ్యునుఁడెడనాతియాతని నరుండని కొంతయుఁజింగియుంగటా
మునియనిసేవచేసి కడువాసముఁబొందితి నెల్లనూనినీ
జనములలోననేను పలుచందములన్నగు బాటుజెందితిన్. ౧౦౬

ఉ. ఇప్పనిగాదు పొమ్మనిన నీతనిచిత్తము నొచ్చుమీఁదటం
దప్పుయివచ్చునియ్యకొని తత్పరతంబయికొన్నఁబెద్దలే
చొప్పున నెంతురో మదికిఁ జొప్పడదేమియు నంచు గ్గునన్
గుప్పునలేచిపోవ నెడఁ గొమ్మకరాబ్జము పట్టెఁగ్రీడియున్. ౧౦౭

క. పట్టినయంతనె చాలికటి, పట్టునఁగట్టిన మెఱుంగు పట్టువలువ చెం
గట్టిట్టుఁ గొలఁగె మొగమువ, బిట్టుగ బెట్టిదపుజెమట పెట్టెంబెలుచన్. ౧౦౮

చ. సడలి వెడందకొందురును ఝల్లున వీఁడె నొడల్వడిన్ గడు
ర్వ్వడిచెమ్మ గందిగుల్ గదిరెఁ బోవఁగఁ బోనమొఁగుల్గపందడం
బడెవలి గబ్బిగుబ్బచను బంతులమీఁది మెఱుంగుతాపితా
గడితవుసీటుకుంచెలవ కావకపై పికి తెందటాలునన్. ౧౦౯

చ. అపుడు రమాకుమారుఁడు మహోగ్రహబాహుగఁడు దగ్రప్రవృత్తి
ద్విపులగుణారవావిరత విస్ఫురదిక్షు శరాసనంబునం
దపరిమిత ప్రసూన విశిఖావళులుద్ధతి బూంచియేసె నా
చపలవిలోచనామణిని శక్రతనూజుని జెందుచెందుగన్. ౧౧౦

క. ఈరీతినేయనతఁడా, నారీతిలకంబుఁజూచి నలినాననవా
కోరికదీర్చక యూరక, గారుడమొనరించిపోవఁగా నుచితంబే. ౧౧౧

గీ. చిన్ననాటనుండి మున్నునిన్నేమును, నన్నునీవుఁజూచి నామగాను
వినికివలనఁ గూర్మి జనియించె మనకిర్వు, రకును బ్రకటమొప్పనుకురవదన. ౧౧౨

క. కావున మనకిర్వురకును, దైవవశంబునను నేఁడు దార్కొనగలిగెన్
నీవేలజాడిగిపోయెద, వీవేళమదీయవాంఛ లీడేర్పఁగదే. ౧౧౩

క. వింతనుగానుగదానీ, వింతనెవిడనాడిపోవ నింతీవలి పూ
బంతీ సొగసులదొంతీ, కంతునిదంతీ సమస్తకళలవలంతీ. ౧౧౪

క. మేనత్తకొమరుఁడను నా, మేనత్తఁగ మేనుజేర్చి మెఱుఁగారెడు నీ
మోనికపు మోవిపానక, మానికపుంగిటసుఖించుమ నటులోనరుపుమా. ౧౧౫

క. బాలాబాలా లోలో, త్తాలాలకజాలచాల తాళంజాలన్
జాలంబేలాబేలా, హేలాగతి రతులఁదేల్చి యేలుము నన్నున్. ౧౧౭

చ. కలకలనవ్వవేమి వగఁగ్రాలఁగఁ గౌఁగిటఁగూర్పవేమి యిం
పలరఁగఁ బల్కవేమి యధరామృతమానఁగ నియ్యవేమి పేఁ
బిలిచిన రావదేమి నను జిత్తగిచూపులఁ జూడవేమి హా
చిలుకలకొల్కి యిట్టులరజేయఁగ నేనొకలాఁతివాఁడనే. ౧౧౮

క. అంధుఁడు కైరవిణీవన, బంధు నిరీక్షింపలేని పగిదిన్ రతి సం
బంధసుఖ మెఱుఁగఁగ కేకేము, గాంధర్వవివాహకేళిఁ గలయుము నన్నున్ ౧౧౯

గీ. అనుచుఁ బెంచుతమిఁ గనుజాలఁ బ్రార్థింప, మగువ మొగము వంచి మారుపలుక
కున్నదానిచేత నోరసారముద్దులు, చిలుకఁబలుకవలఁతి చిలుకఁబలికె. ౧౨౦

ఉ. నావలవంతదీర్పవలె నావల నారసటంచుఁ గోరి వే
వేవిధులన్ వగందగిలి వేఁడిన నామము ముడించి నూతన ము
ప్రావిధిఁ బూను మీచెలియ దానిననుంగదియంగఁ గూర్పు మా
కేవలతుండకాంతి జితకింశుకమా శుకమా ప్రియంబునన్. ౧౨౧

క. అని రాజశుకము బలికిన, విని రాజనిభాస్యదాని వీక్షించి కడున్
వినయము వలంతి తనమును, నెనరుగ నంబడగ సాధునియతింబలికెన్. ౧౨౨

క. నాయము గాదుగదా నర, నాయకులకు నిట్టిపనులు ననుదనకు వెసన్
మాయన్నలు తలిదండ్రులు, జేయుదురు వివాహము నుమ్మఁ జెప్పుము చిలుకా, ౧౨౩

ఉ. నావుడు తండ్రి తత్తరముఁ జెలికిట్లను నీము పెద్దతే
నైవడిఁ బెండ్లిచేసెదరు గక్కున నెక్కుడిమాటయిప్పుడే
కావలెఁ గోరుకొన్నపని కాదని నీవు జుడింగిపోయినన్
భావభవప్రసూనశర బాధల నెవ్విధిఁ దాళియుందుదున్. ౧౨౪

గీ. బాలనన్నిట్టులయించ నేలమరుని, పూలకోరులవెతలకుఁ దాళఁజాల
నైళ్లము నన్నుఁ గౌఁగిటఁ గీలుకొలిపి, మేలుదైవారలెంకగా నేలుకొనుము. ౧౨౫

గీ. అనుచుఁ జెందుకొనెడునపుడందియలు మ్రోయ, హంసశాబకంబులరుగుదేరఁ
జెలులువచ్చిరంచుఁ జేసన్నఁ జూపి కేల్పట్టుదప్పఁద్రోచి పడఁతిపఱచె. ౧౨౬

క. ఈపగిది కింకిణీమణి, నూపురరావములు చెలఁగనునుఁ గొప్పుపడఁగ
జూపుల జంకెనలెనయఁగ, నాపూవుంబోఁడి చనియెనంతఃపురికిన్ ౧౨౭

గీ. అప్పుడు నృపమౌళికుండె జల్లనఁగనోలి; నెమ్మొగంబున దైన్యంబు నివ్వటిల్ల
నుస్సురనియూర్చుచు బెగ్గిలియుస్సురనుచుఁ, గంజముఖిఁ బల్కఁ గద్గదకంఠుఁడగుచు. ౧౨౮

క. నిలుపోపక పోకు బాలా, వలచితి నే నీకుఁ జాల వంచన యేలా
చలమేదఁ బూనుట మేలా, తలిరాకు కటారి కూలఁదలఁపుము శేలా ౧౨౯

క. ననరోఁదవనన్నుఁ గౌఁగిటఁ, బెనచి సుఖింపక మొఱఁగి బిరబిర నేటకోఁ
జనఁజూచెద హాహా మగువా, నన్నయములు తలఁపోలఁ జాలినలిగెఁ బుసుమీ ౧౩౦

క. మగువా పెంచిన చనిప, న్నగభుక్ఛుక శారికలను నమ్మి వనకుము
న్నగ దైవబలము దప్పినఁ, బగవారై యుండ్రు ప్రాణబంధువులైనన్ ౧౩౧

వ. అని యివ్విధంబున ౧౩౨

క. సాధుగతి నరుఁడు వేఁడిన, నాథవశేక్షణ మొఱఁగి యటఁ జనిమదన
వ్యాధా [illegible] ౧౩౩

వ. అని శౌనకాది మహర్షులకు రోమహర్షణి యెఱింగించినవాఁడంతట నవ్వలికథా వి
ధానంబెట్లనియడుగుటయును. ౧౩౪

చ. వనజభవాది కామిలసుపర్వగణావన విశ్వభావనా
సనకసనందన ప్రముఖసన్ముని రంజన శత్రుభంజనా
ఘనకరుణారసాప్లుత వికస్వరలోచన పాపమోచనా
ప్రణతసుధీజనాళి విభవప్రద నుగ్రహదాయవిగ్రహా ౧౩౫

క. అవిరతవితతచతుష్షష్ట్యవసర నైవేద్య ఖాదనామోదరథో
త్సవముఖ వివిధోత్సవషైభవ విలసితధామ పతితపావననామా. ౧౩౬

భుజంగప్రయాతము. హరీ దేవతాధ్యక్ష యంభోరుహాక్షా
దరీసర్వలోకేశ దైత్యప్రణాశా
కరీంద్రావనోపాయ కారుణ్యగేయా
ఝరీస్ఫూర్తిపాద సమ్యగ్వినోదా. ౧౩౭

గద్య. ఇది శ్రీమజ్జగన్నాయక దేవదివ్య కృపానిరీక్షణ సంలబ్ధసార కవితావిచిత్ర
కౌండిన్యసగోత్ర పవిత్ర మంచిమంచి గంగ మామాత్యపుత్ర సకలవిద్వజ్జన
విధేయ జగన్నాథ నామధేయ ప్రణీతంబయిన సుభద్రాపరిణ
యంబను శృంగారప్రబంధంబునందుఁ
చతుర్థాశ్వాసము.

---✻ సుభద్రాపరిణయము. ✻---

:o:

పంచమాశ్వాసము.

క. శ్రీరాజిత నిజసౌధా, గ్రారూఢ మహాసుదర్శనాంచలవీథా
దూరీకృత భవపాశా, సారకృపా వేశశీల శైలనివేశా. ౧

వ. అవధరింపుము నైమిశారణ్య మహర్షులకు రోమహర్షణి యిట్లని చెప్పం బోవంగా న
ట్లు సుభద్రాభద్రేభయాన పట్టుదప్పించుకొని యరిగి యంతఃపురంబు ప్రవేశించిన.

గీ. అంతట దురంత చింతనక్రాంత సుతుండు
కంతుకుంతాయితలతాంత కాంతనిష్క
టాంతరని తాంతకాంతి సంక్రాంతచంద్ర
కాంతమాణిక్య వేదినంగంబుఁ జేర్చి ౩

చ. ఉసురసురంచు సొమ్మసిలు నుమ్మలికంబునఁ దల్లడిల్లులోఁ
గసరుకొనున్ దిశల్ వెదకుఁ గన్నులు మూయు నొడంబు సెగ్గిలున్
దొసఁగులఁ గుందుఁ దాపమునఁ దూపిలు విస్మృతిఁ జెందుఁ గాసిలున్
బసచెడి తూలుజాలిఁ గొను బాపువిధీ యిటు చేసితే యనున్. ౪

చ. మదవతి వచ్చునంచుఁ బెనుమక్కువఁ గ్రక్కున లేచి నల్దిశల్
వెదకు వితాకుఁ జెందుఁ బలవించుఁ గనుంగవ నశ్రుబిందువుల్
వదలక చిప్పిలన్ మొగము వంచి కృశించుఁ జలించు హా యనున్
మదనకిరాతశాతసుమమార్గణ నవ్యశరవ్య చిత్తుఁడై. ౫

వ. మరియు నాత్మగతంబున. ౬

ఉ. నున్నని సోగ పెన్నెరులు నువ్వువిరిన్నగు నాస సిబ్బెపుం
జన్నులు ముద్దునెమ్మొగము సన్నపుకౌను వెడందకల్కి వా
ల్గన్నులు తళ్కుచెక్కులు నిగారపు కెందలి రాకుమోవి సొం
గన్నులఁ గట్టినట్లయగుఁ గన్నియ నెన్నఁడుఁ జూడఁ గల్గునో. ౭

సీ. చిలుకపటాణి తే జీవజీరుని విరజాజిపూచికి లిక్కైజారుసొగ
మీసునిద్దా పదియారు మేల్వన్నె బంగారు సలాక చెంగలువమొగ
నిండుపున్నమనాఁటి పండువెన్నెలనిగ్గు మినుకారు తొలుకారు మెఱుఁగుఁదీగ
కడిఁదినెత్తావిమున్ గన్నె గేదఁగి పువ్వు తేట గొజ్జంగిపూనీటికొల్లఁదము

చెలువచ్చెలువంపు జక్కౖరల్ చిలుకుబలుకు, తలిరువిలుఁదాల్పు బలువేల్పు కలికిచేతి
కలికిరాచిల్క సాటిమానికమెల్లమాట, దానిఁగవఁగూడకే జాడఁదాఁకువాఁడ ౮

సీ. చిలుకచిల్కనఁదేటి చిలుకముద్దులుగుల్క చిలుకకుఁ బద్దెంబు చెప్పనేర్చు
కరతాళగతులవేసరకమయ్యూరసంఘములకు నాటలుగరపనేర్చు
మించునెయ్యమున రాయంచకూటువులకు వీరుగానడకలు దిద్దనేర్చు
తనియమేతలు పెట్టినట్టి గొప్పశారికాసంచయంబులఁ బలికింపనేర్చు
చెలిమిదైవారశృంగారకలనమీఱఁ, జేసి సారెకుఁ బరిచర్యసేయనేర్చు
నిబ్బరంబొప్ప నబ్బాలకబ్బెనౌర, దానితోఁ బొందు నేనెట్లుమానియుందు ౯

క. ఆచిన్నిచన్నుగవచెలు, వాఁడుబునగు మోము గోము నాచూపులతో
హాచెక్కుటద్దములపస, నాచిత్తములోన నొకక్షణము బాయదుగా ౧౦

సీ. దానిధమ్మిల్లంబు దరలీలపర్వక యతనుతాపాగ్ని చల్లారఁగలదె
దానికెమ్మోవి సుధారసంబానక సూనాశుగవ్యాధి మానగలదె
దానిముఖేందుసందర్శనంబాదవక మదనాంధకారంబు వదలగలదె
దానినిర్భరపయోధర దుర్గమబ్బక స్మరబలోగ్రభయార్తి సడలఁగలదె
దానియశాంత సాంగత్యతరణిలేక, ఘోరవిరహాంబునిధిఁదాటఁబారఁగలదె
యంచుమదినెంచుఁ దలవంచుసంచలించు, ఘోరమారవికారాప్తిఁగుందికుంది ౧౧

ఉ. నీహారాంశుముఖీ కదంబకమణీ నన్నేగోరి సన్యాసినై
యాహారాదివిధానముల్ మరచి యత్యంతానురాగంబుతో
బాహాలింగనసౌఖ్యాంచనమదిలోఁ బాటిల్లనేనుండుచో
నాహా యిట్లరచేసి యేఁగితె సుభద్రా భద్రకుంభస్తనీ. ౧౨

శా. రావే చిల్కలకొల్కి రావెలలనా రావే జగన్మోహినీ
రావే పూర్ణసుధాకరోజ్జ్వలముఖీ రావే కురంగేక్షణా
రావే నీలఘనాఘనాభచికురా రావే లతాంగీమణీ
రావే నన్నలయించకే యనుచులో రాగిల్లి వల్కిందమిన్ ౧౩

వ. అనియని వారితమదనోన్మాదంబున లేచి యేచిన తమకంబునచేత నాచేత నజ్ఞానంబు
మరచితను లతాగుల్మాదులం గనుంగొని. ౧౪

సీ. మవ్వంపుసెత్తావి పువ్వుగుత్తులుసూచి భామగుబ్బలటంచుమఁ బట్టఁబోవు
లతికాగ్రయుత మధుపాళిఁ జూచి చెలినీలవేణి యటంచు నివురఁదివురుఁ
కదళీరంభాస్తంభసంతతుల నీక్షించి చెలువయూరువులంచుఁ జేరఁబోవుఁ

ఘనవన ప్రియకుహూకారంబులాలించి వెలఁదియౌటులఁగని వినఁగఁగోరు
నిరతనిరవద్యనిబిడనిర్నిద్రకాంద్ర, మకరకేతనశిఖిశిఖానికరదహ్య
మానమానసుఁడగుచును ధ్యానతరువి, తానములఁద్రిమ్మరుచుఁ దహతహలునిగుడ. ౧౫

క. నేహాసికరముపట్టిన, నేహాసీమంత వతిగణింపకయుంతో
ప్రీడనెడఁ బాసియేఁగుచు, నీడానీడ వీడకే తేరదుగా ౧౬

క. కాంతాలలామసాహైఁ, గాంతాళము పూనికాదు కాదనివడినీ
చెంతకురాదుగదా మన, సెంతయుఁగలఁ గంగఁజూచు హింతాళంబా. ౧౭

ఉ. లుంగములార భూరిఫలలోల నితాంతవినమ్రశాఖినా
రంగములార సారసుమరాజి విరాజిత మల్లికామిళ
ద్భృంగములార సౌరభపరిస్ఫుట సద్మవనీవిహారచ
క్రాంగములార మీరలు రథాంగకుచన్ గనరేవరాంగనన్ ౧౮

